## జీవన్గిలో ఘనంగా కార్తీక మాసం



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 02 డిసెంబర్ 2024 | పేజీలు-18

# అదానీ స్కామ్‌పై జేపీసీ వేయాలి

- -ప్రజా సమస్యల్ని చర్చించి పార్లమెంట్
- -అదాని స్కామ్, మణిపూర్ అల్లర్లపై చర్చకు నిరాకరణ
- -మసీదుల పేర అల్లర్లు సృష్టించే కుట్రలు
- -మహారాష్ట్ర ఎన్నికల్లో చట్ట ఉల్లంఘనలను ఈసీ నిగ్గు తేల్చాలి
- -రాహుల్ విమర్శల వల్లే అదానీ ఆఫర్ తిరష్కరించిన సీఎం రేవంత్
- -లగచర్ల రైతుల పోరాడి నెగ్గారు
- -కాలుష్య సమస్య కాదు భూమి కీలకం

- మిగతా2లో




**సంగారెడ్డి ,డిసెంబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**

"పార్లమెంట్‌లో ప్రజా సమస్యలు చర్చక రాకండా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఇష్టపడట్లేదు. అదానీ ముడుపులు కంభకోణంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జేపీసీ) వేయాలి. మణిపూర్‌లో జరుగుతున్న అర్లర్లక బాధ్యుల్కైన ఆ రాష్ట్ర సీఎంపై చర్యలు తీసుకోవాలి. మరో పక్క దేశంలో పలు చోట్ల మసీదుల కింద దేవాలయాలున్నాయనే నెపంతో అల్లర్లు సృష్టిస్తున్నారు. మహారాష్ట్రలో ఎన్నికల్లో చట్ట ఉల్లంఘన జరిగింది. ఇలాంటి మౌళికమైన ఆంశాలపైన పార్లమెంట్‌లో చర్చ జరపాల ప్రతిపక్షాలు పట్టుపడితే మోడీ ప్రభుత్వం తప్పిదాలను కప్పిపిచ్చుకందుక ప్రయల్నిస్తుంది" అ సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. సీపీఐఎం ఆధ్వర్యంలో సంగారెడ్డిలో కేవల్ కిషన్ భవన్‌లో "మతోన్మాదం సవాళ్లు-రాజ్యాంగ హక్కల పరిరక్షణ" అనే ఆంశంపై ఆదివారం సెమినార్ ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశం మాట్లాడారు. గత నెల 26న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశంలో దేశంలో ప్రధాన సమస్యలపై చర్చించాల ప్రతిపక్షాలు పట్టు పట్టాయన్నారు. మోడీ నాయత్వంలో ఉన్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం మాత్రం విపక్షాల మాటను దాటవేస్తూ చర్చక సిద్దపడలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెకి అడ్డంపెట్టుక ఆయా రాష్ట్రాలతో ఎక్కవ ఖరీదుక విద్యుత్ ఒప్పందాలు చేసుక వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీ కంభకోణంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాల విపక్షాలు డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. కేంద్రంలో పెద్దల జోక్యంతోనే ఈ ఒప్పందాలు జరిగాయన్నారు. ఐదు రాష్ట్రాల్లో రాజకీయ నేతలక రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పినట్లు అదానీ బ్రదర్స్ రాసుకన్న పత్రాల్లో తేలింద గుర్తు చేశారు. ఇంత పెద్ద కంంభకోణాకి పాల్పడిన అదానీ కాపాడడం కోసమే కేంద్ర ప్రభుత్వం, ప్రధా మోడీ, హోంమంత్రి పార్లమెంట్‌లో వాస్తవాలు చర్చక రాకండా చూస్తున్నారన్నారు. మణిపూర్ అర్లర్లను ప్రేరేపిస్తున్న ఆ రాష్ట్ర సీఎంను రక్షించడం తప్ప అర్లర్లను ఆపేందుక కేంద్రం ఏలాంటి జోక్యం చేసుకోలేదన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్ల పరిణామాలక కారణమైన బీజేపీ తీరు ఉగ్రవాదులక ఊతమిచ్చేలా ఉంద, ఇది దేశ ఉకికే ప్రమాదమన్నారు.

# ప్రజా ఉద్యమాల నాయకుడిని సిపిఐ పార్టీ కోల్పోయింది

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 1( ప్రజాజ్యోతి )**



సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ హఠాన్మరణం తో సిపిఐ పార్టీ ఒక గొప్ప ఉద్యమ నాయకుడిని కోల్పోయిందని, ఆయన లేని లోటు ఎన్నటికీ పూడ్చలేనిదని,పుట్టుక తనది చావు తనదని ఆయన జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేశారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు బాధాతప్త హృదయాలతో తమ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్.బాల మల్లేష్ శనివారం యాప్రాల్ లోని తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివారం సిపిఐ నాయకులు పార్టీ శ్రేణులు ప్రజల సందర్శనార్థం ఆయన భౌతిక కాయాన్ని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో ఉంచి, అనంతరం యాప్రాల్ లోని కామ్రేడ్ బాల మల్లేష్ నివాసానికి భౌతిక కాయాన్ని తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు ఆయన భౌతిక కాయం వద్దకు చేరుకొని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని తుది కన్నీటివీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి యువజన నాయకుడిగా వారి సమస్యలపై అలుపెరుగని పోరాటాలు కొనసాగించారని, పేద ప్రజల కోసం భూ పోరాటాలలో పాల్గొని పేద ప్రజల హృదయాల్లో చెదరని ముద్ర వేసుకున్నారని,ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుడిగా ఉద్యమాలు చేసి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శిగా, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఉన్నత పదవులు అలంకరించి ఆ పదవులకే వన్నె తీసుకువచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.

- మిగతా2లో

# అదానీ స్కామ్‌పై జేపీసీ వేయాలి

-మొదటిపేజీ తరువాయి

మణిపూర్ ఘటనలపై మోడీ స్పంచించకపోవడం, సందర్శించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. దేశంలో పలు ప్రాంతాల్లో మసీదుల కింద దేవాలయాలున్నాయనే నెపంతో అల్లర్లు సృష్టించేందుక బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. షాహి జామా మసీదు సర్వే సందర్భంగా జరిగిన హింసలో ఐదురుగు మరణించారన్నారు. బాబ్రీ మసీదు-రామాయం తీర్పు సందర్భంగా సుప్రీం కోర్టు పేర్కొన్న కీలకాంశాలను ఉల్లంఘిస్తున్న పరిస్థితి ఉందన్నారు. 1947 నాటి ప్రార్థనా మందిరాలేవైనా వాటి యదాతద స్థితిలోనే కొనసాగించాల, ఏలాంటి కూల్చివేతలు చేపట్టకూడదు సుప్రీం కోర్టు తేల్చి చెప్పినా దేశంలో మళ్లీ మసీదుల కింద దేవాలయాలున్నాయంటూ గొడవలు సృష్టిస్తున్నారన్నారు. అదే విధంగా మహారాష్ట్రలో జరిగిన ఎ్నకల్లో చట్ట ఉల్లంఘనలు చోటు చేసుకున్నాయనే వాదనలున్నాయి. సాయంత్రం 5 గంటల తర్వాత 55 లక్షలకు పైగా ఓట్లు నమోదు కావడమనేది అసాధారణమైన పరిణమమ, ఇందులో ఏమైన చట్ట ఉల్లంఘన జరిగిందా అనేది ఎ్నకల కమిషన్ తేల్చాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఐదు మౌళిక హక్కుల్ని కాలరాసేందుక మతోన్మాద, కార్పొరేట్ శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక విదానం, సామాజిక న్యాయం, సమాఖ్య వాదం, సోషలిజం అనే అంశాలు రాజ్యాంగంలో చేర్చబడ్డాయన్నారు. వీటి పూర్తిగా ర్వీర్యం చేయాల కేంద్రంలో బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు.రాహుల్ విమర్శల వల్లనే అదానీ ఆఫర్ వాపస్ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అదానీపై తీవ్ర విమర్శలు చేస్తున్నందున్నే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అదానీ కంపెనీ నుంచి రూ.100 కోట్ల ఆఫర్‌ను వాపస్ చేసి ఉంటారు రాఘవులు అన్నారు. స్కిల్ యూరివర్సిటీకి అదానీ ఇచ్చిన వంద కోట్లను వాపస్ ఇవ్వడమే కాకుండా చేసుకన్న పలు ఒప్పందాలు ఏమయ్యాయ ప్రశ్నించారు. అదానీ తెలంగాణలో డ్రోన్‌లను తయారు చేసి ఇజ్రాయిల్‌క పంపుతున్నార, ఆ డ్రోన్లతోనే ఆ దేశంలో మారణహోమం సృష్టిస్తున్న పరిస్థితులున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పండగ పేరిట సభలు జరపడమే కాకండా సంపదను సృష్టిస్తున్న కోట్లాది మంది కార్మికుల గురించి కూడా ఆలోచించాలన్నారు. కార్మికలక కనీస వేతనాలు, సంక్షేమ పథకాలు, చట్టాల ఉల్లంఘన వంటి ఆంశాలపై దృష్టి సారించాల సీపీఐఎం కోరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గలచర్ల భూ సేకరణను రద్దు చేయడం రైతుల పోరాట తెగువ సాధించిన విజయమన్నారు. సీపీఐఎంను అక్కడికి పోకుండా అడ్డుకుంటే జైళ్లకైనా పోయేవాళ్లం తప్ప వెనక్కు తగ్గేద్ది ఎర్రజెండా కాదన్నారు. ఫార్మా కంపెనీ కాలుష్య సమస్యతో రైతులు వ్యతిరేకించట్లేదు, జీవనాధారమైన భూమి కీలకంగా బావించి పోరాడుతున్నారన్నారు. ఇదనాల్ కంపెనీ ఉపసంహరణ కూడా రైతులు పోరాటం వల్లనే సాధ్యపడిరదన్నారు. ఈ సమావేశంలో సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మాణిక్ ఉన్నారు.

# ప్రజా ఉద్యమాల నాయకుడిని సిపిఐ పార్టీ కోల్పోయింది

-మొదటిపేజీ తరువాయి

కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను తీసుకొని పేద ప్రజలకు పంచారని, అందులో భాగంగా చెంగిచెర్ల లో కబ్జాకు గురైన భూములను విడిపించి 3000 మంది పేదలకు పంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో పేదల పక్షాన నిలబడి లాక్ డౌన్ వలన ఉపాధి కోల్పోయిన కార్మికులకు నిరుపేదలను డ్రైవర్లను నిత్యవసర సరుకులు శానిటైజర్లు అందజేసి ఆయన ఔన్నత్యాన్ని చాటుకున్నారన్నారు. కామ్రేడ్ బాల మల్లేష్ తో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఆయన కుటుంబ సభ్యులకు సంతాపాన్ని,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఏఐటీయూసీ నాయకులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి కి రానున్న కమిషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు

**-విచారణలను దరఖాస్తుల స్వీకరణ**

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్ (ప్రజాజ్యోతి )



సంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ సమావేశ హాల్లోవెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపును పేర్కొనే అంశముపై సలహాలు మరియు ఆక్షేపణలను తేది 02-12-2024 రోజున ఉదయం 10 గంటలకు ఆహ్వానించి బహిరంగ విచారణలను దరఖాస్తులు స్వీకరణకు తెలంగాణ వెనుకబడిన తరగతుల డేడికేటేడ్ కమీషన్ అధ్యక్షులు భూసాని వెంకటేశ్వర్లు హాజరుకాను న్నారని అదనపు కలెక్టర్ నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయం నుండి ఆయన మాట్లాడుతూ. వెనుక బడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపును పేర్కొనే అంశముపై. ఆయన మాట్లాడుతూ తెలంగాణ వెనుకబడిన తరగతుల డేడికేటేడ్ కమీషన్ అధ్యక్షులు భూసాని వెంకటేశ్వర్లు (ఐఏఎస్ రిటై ర్డ్ ) ను రాష్ట్రంలోని స్దానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపును పేర్కొనే అంశముపై నియమించడం జరిగిందని తెలిపారు. తేది 02-12-2024 బహిరంగ విచారణ సంగారెడ్డిజిల్లాలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్, సంగారెడ్డి నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్జీలు తీసుకోనబడును. ఈ విషయములో ఆసక్తి కలిగిన పార్టీల నుండి సమర్పణలు, అభ్యర్ధనలు, సలహాలు మరియు ఆక్షేపణలను ఆహ్వానించి, తదనుగుణంగా వివిధ ప్రాంతాలలో బహిరంగ విచారణలను నిర్వహించాలని భావించిన మేరకు జిల్లాలోని లోక్ సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, బి.సి/ యస్.సి/ యస్.టి/ మైనారిటీ కుల సంఘాల మరియు స్వచ్ఛంద సంస్థలు, సంక్షేమ సంఘాలు తదితరులు వినతులు సమర్పించాల్సిందిగా కోరడమైనది.

# కుల్కచర్ల లో ప్రజా పాలన విజయోత్సవాలు.

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు**




కుల్కచర్ల, డిసెంబర్ 1, (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా తొమ్మిది రోజులు విజయోత్సవాలు మొదలయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, సభ్యులు టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ గ్రామాల పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన వివిధ సంక్షేమ పథకాలతో ప్రజలకు అందుబాటులో సంవత్సరకాలం పూర్తయిందని మును ముందు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో తెస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీమ్ రెడ్డి,పి ఎ సి ఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు తమ్మలి రామచంద్రయ్య, మాజీ ఎంపిటిసి ఆనందం, బక్కని శ్రీనివాస్, భరత్ రెడ్డి, అంతారం విజయ్,పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు తులసి నాయక్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్...వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో నాయకులు ఉపాధ్యాయులు.

# పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు..

**-దేవాలయ కార్య నిర్వహణ అధికారి జి సుధాకర్**



కుల్కచర్ల, డిసెంబర్ 1,( ప్రజాజ్యోతి)

కార్తీక మాసం చివరి రోజు కావడంతో పాంబండ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించామని దేవాలయ కార్య నిర్వహణ అధికారి జి సుధాకర్ తెలిపారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెలికిచెర్ల శ్రీ రామలింగేశ్వర దేవస్థానంలో కార్తీకమాసం చివరి రోజు మరియు ఆదివారం అమావాస్య పురస్కరించుకుని స్వామివారికి అభిషేకం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి, కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి లు దేవస్థానాన్ని సందర్శించి అర్చకుల వేదమంతాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో వచ్చే భక్తులకు సరిపోయే విధంగా ఆదివారం అమావాస్య రోజు భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానాన్ని సందర్శిస్తారని ఆరోజున పుష్కరిణిలో స్నానమాచరించి స్వామివారిని దర్శిస్తారని తద్వారా చీడపీడల తొలిగి సంతోషకర జీవితం గడుపుతారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పాండు శర్మ, దివలే కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి బాలసదనంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు



**పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ లోని బాలసదనంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం చేపట్టారు. 10వ తరగతి 2002-2003 బ్యాచ్ పరిగి జడ్పీహెచ్ఎస్ బాలుర నెంబర్ - 2 పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ వంతుగా డబ్బులు సమకూర్చుకోని 30 మంది విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, బాలసదనం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి



**పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం పరిగి పట్టణంలో జేఏసీ, ప్రజాసంఘాలు, ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అలాగే అమరవీరుల ఆశయ సాధనకు ప్రభుత్వము తో పాటు ప్రజలందరూ కృషి చేయాలని కోరుతున్నమని జేఏసీ, ప్రజాసంఘాల నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ పరిగి మండల వైస్ ఎంపీపీ కావలి సత్యనారాయణ, వివిధ సంఘాల నాయకులు ముకుంద నాగేశ్వర్, వర్షమోని బాబాయ్య, బాబు, వెంకట్ రెడ్డి, గోపాల్, ఆంజనేయులు, యాదయ్య, గట్ట్యా నాయక్, గోవింద్ నాయక్, హరి నాయక్, కావలి శ్రీశైలం, మంచన్పల్లి శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న వడ్ల నందు

**-బిజెపి బైక్ ర్యాలీ నిర్వహిస్తుం**

**బంటారం మండల్ మోమిన్ పెట్ నవంబర్ 1( ప్రజా జ్యోతి )**



వికారాబాద్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తుండగా బంటారం మండల్ సల్బతాపూర్ మీదుగా బిజెపి నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహి స్తుండగా ర్యాలీ సల్బక్తాపూర్ గ్రామానికి చేరు కోగానే గ్రామంలో ఎక్కిలి రామయ్య చనిపోగా అంతటి అంతిమ యాత్ర జరగగా ఆదివారం అది చూసి బిజెపి వికారాబాద్ జిల్లా నియోజకవర్గ కోఆర్డినేటర్ నందు అంతిమయాత్రలో పాల్గొని పాడే మోశారు చనిపోయిన కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

# మాల సింహ గర్జన మాలల ఆత్మగౌరవ పోరాటం

**-వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య**

**పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):**



చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ పరెడ్ గ్రౌండ్ లో నిర్వహించే మాల సింహగర్జనకు పరిగి నియోజకవర్గం నుంచి మాలలు, మాల మహానాడు నాయకులు భారీగా తరలి వెళ్లారు. కోడంగల్ చౌరస్తా దగ్గర జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం కు పూలమాలలు వేసి అనంతరం మాలల సింహగర్జనకు బయలుదేరారు. ప్రభుత్వాలు మాలలను తక్కువ చేసి చూస్తుండడంతో ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నాంమని మాలలకు రాజ్యాంగబద్ధంగా ఫలాలు దక్కించుకున్నందుకే ఈ పోరాటం అని సుల్తాన్పూర్ వెంకటయ్య అన్నారు. రాష్ట్రంలో మాలల జనాభా ప్రాతిపదికన తక్కుందని చెప్తున్న రాజకీయ నాయకులకు హైదరాబాద్లో జరిగే మాల సింహ గర్జన కనువిప్పు కలిగించనుందని, రాష్ట్ర జనాభాలో రెండవ అతిపెద్ద జనాభా కలిగిన మాలలు 33 లక్షలపై ఉన్నారు అది ఈరోజు చూపిస్తామని అని అన్నారు. మాలలు జాగో మాల నినాదంతో రాజ్యాంగఫలాలు దక్కేవరకు పోరాటం కొనసాగిస్తామని, నేడు జరిగే మాలల సింహ గర్జన కార్యక్రమానికి వివిధ మండలాల నుండి వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాల బిడ్డలందరికీ వికారాబాద్ జిల్లా మాల మహానాడు పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు. నియోజకవర్గం నుండి ప్రతి బస్సులు 40 తుఫాన్లు 30 వ్యక్తిగత వాహనాలపైన బయలుదేరి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎం నరసింహులు ప్రధాన కార్యదర్శి ఎం నరసింహులు, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు విజయ్, కోళ్ల యాదయ్య, సైదుపల్లి రాములు, శాంతినగర్ కృష్ణ మాదారం చెన్నయ్య, మాటుగూడెం వెంకటయ్య, రాపోలు బాలకృష్ణ, నరసయ్య గూడెం, గంగపురి కృష్ణయ్య, దోమ వెంకటేష్, మోత్కూరు శ్రీను, నిజాంపేట్ మేడిపల్లి కృష్ణ, శీను, దుర్గానికి పల్లి అంజయ్య, మార్గూడెం రమేష్, సుల్తాన్పూర్ స్వామి, శ్రీనివాస్, రూపంపేట్ నర్సింలు, నర్సింగాపూర్ మాజీ ఎంపీపీ వెంకటయ్య, శ్రీనివాస్, లక్నపూర్ రాము, సైదుపల్లి యాదయ్య, నరసింహులు, వెంకట్, బాలయ్య, చౌడపూర్ రాములు, శ్రీను, కుల్కచర్ల సీనియర్ నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాల మాదిగ బీసీ ల జనగణన జరిపి రిజర్వేషన్లు అమలు జరపాలి

**-బిఎంపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యానాయక్**

**పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):**



మన దేశంలో అధిక సంఖ్యలో ఉండి అతి తక్కువ ఫలాలు పొందుతున్న మాల మాదిగ బీసీ కులాల అలాగే వాటి ఉపకులాల ఆధారంగా జనగణన జరిపి రిజర్వేషన్లు అమలు జరపాలని బహుజన ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ జింఖానా గ్రౌండ్ లో జరుగిన మాలల సింహ గర్జన సభకు మద్దతు తెలియజేస్తూ... ఈ దేశంలో మాల మాదిగలే కాకుండా ఆదివాసులు గిరిజనులు సంచార జాతులు అనేక మంది ఉండగా దేశంలో సగభాగం ఉన్న బీసీ వాటి అనుబంధ కులాల లెక్క తేల్చకుండా ఈ రోజూ అనాదిగా వెనుకబడి దోపిడీకి గురవుతున్న మాల మాదిగల మధ్య కుంపటి రగల్చడం సరి కాదని అన్నారు. అంటరానితనం పేరుతో సమాజానికి దూరంగా వెలివాడలుగా ఉంచిన ఈ కులాలను మళ్ళీ ఇలా విభజించి పాలించు సూత్రం తో ఐక్యం కాకుండా చేయడం దుర్మార్గం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఆలోచించి అధిక సంఖ్యలో ఉన్న బహుజనులకు, ఆదివాసులకు గిరిజనులకు వారి సంఖ్య ఆధారంగా రిజర్వేషన్లు అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, దోమ మండల బీఎంపీ ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, దోమ మండల బీఎంపీ కార్యదర్శి గణేష్ నాయక్, ఆనంద్ నాయక్, శంకర్, గట్టుపల్లి రవి, బాబ్య నాయక్, దోమ మండల బీఎంపీ నాయకులు మూడవత్ రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విఫలం బిజెపి అధ్యక్షులు

**మోమిన్ పెట్ డిసెంబర్1 (ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజాపాలన విఫలమైందని మండల బిజెపి అధ్యక్షులు లక్ష్మారెడ్డి అన్నారు ఆదివారం మోమిన్ పెట్ మండల్ మీదుగా బిజెపి కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకోకపోవడంతో విఫలమైందని అన్నారు ప్రజా పాలన సరిగా లేకపోవడంతో వివిధ పార్టీ నాయకులు విమర్శలు కురిపిస్తున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి..!

**– మంత్రులు కొండ సురేఖ, సీతక్క వెంటనే క్షమాపణ చెప్పాలి**

**– తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, బిఆర్ఎస్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు**

**పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

మాజీ గురుకులాల సెక్రెటరీ/ అడిషనల్ డీజీపీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై అసత్య ఆరోపణలు చేసిన మంత్రి కొండ సురేఖ, సీతక్క అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, బిఆర్ఎస్ పార్టీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఖండించారు. ఆదివారం పరిగి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ముందు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, బిఆర్ఎస్ పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచన్ పల్లి ఆనంద్, ఎమ్మార్పీఎస్ పరిగి మండల అధ్యక్షులు లాజర్ లు మాట్లాడుతూ తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం అహర్నిశలు కృషిచేసి గురుకుల పాఠశాల, కళాశాలలో లక్షల మంది విద్యార్థులను తయారుచేసి పూర్ణ, ఆనందులను ఎవరెస్టు శిఖరాన్ని ఎక్కించిన ఉన్నతమైన వ్యక్తి పై విద్యార్థులకు విషమిచ్చి ప్రభుత్వాన్ని బధలాం చేస్తున్నాడు అని మాట్లాడడం చాలా సిగ్గుచేటు అని ఈ విధమైన



చిల్లర మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాలను సందర్శిస్తామంటే అంత భయం ఎందుకు మీకు, అదేవిధంగా మీ అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికి బట్ట కాల్చి ఇతరులపై నెట్టివేయడం మానుకోవాలని ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అని, లేనియెడల తెలంగాణ సమాజం, విద్యార్థులు, ఉద్యమకారులు, స్వేరో నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మిమ్మల్ని బయట తిరగనియ్యరని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, ఉద్యమ నాయకులు సింగం తదితరులు పాల్గొన్నారు.

## సింహగర్జనకు భారీగా తరలి వెళ్ళిన మాలలు



**తాండూర్ డిసెంబర్1 ప్రజా జ్యోతి :**

హైదరాబాద్ నగరంలో జరిగే మాలల సింహ గర్జన సభకు వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం నుంచి భారీగా తరలి వెళ్లారు. మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు తరలి వెళ్లిన మాలలు తాండూరు బస్ స్టేషన్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళులు అర్పిర్పించారు. అనంతరం ఇందిర చౌకు వరకు ర్యాలీ నిర్వహించిన మాలల సింహ గర్జన సభకు తరలి వెళ్లినట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమం మాజీ సర్పంచ్లు జగదీష్,మల్లప్ప, మాల మహానాడు ప్రతినిధులు విజయ్ కుమార్, కృష్ణ,రాములు, గోవింద్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ విజయానికి గుల్బర్గా దర్గాలో మొక్కులు తీర్చుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



**మోమిన్ పెట్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రావాలని వికారాబాద్ ఎమ్మెల్యే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విజయం సాధించాలని గుల్బర్గా దర్గాలో మొక్కులు చెల్లిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు అన్నారు ఆదివారం మోమిన్ పెట్ మండల చెందిన కాంగ్రెస్ నాయకులు గుల్బర్గా ఆజా బందే నవాబ్ దర్గాలో కాంగ్రెస్ నాయకులు మొక్కులు చెల్లించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోనికి రావాలని వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విజయం సాధించాలని అహర్నిశలు కృషిచేసి విజయ కేతనానికి నాంది పలికారు వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుభాష్ గౌడ్ వారి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు సున్నితకు అరుదైన గౌరవం

**తాండూర్ డిసెంబర్ 1ప్రజా జ్యోతి :**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో అమ్మ ఆదరణ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు సంగినేని సునీతకు రూరల్ ఎంటర్ప్రెన్యూర్ అవార్డును తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. బ్యాక్ వర్డ్ క్లాసెస్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, బీబీసీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఈ అవార్డును అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న సుమారు 500లకు పైగా సభ్యులు దరఖాస్తు చేసుకోగా అందులో 20 మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎంపికైన 20 మంది సభ్యులలో వికారాబాద్ జిల్లా నుంచి సునీత ఎంపిక కావడంతో ఆమెకు ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, నటులు సాగర్, బీబీసీసీఐ వ్యవస్థాపకులు నారాయణ, మాజీ ఐఏఎస్ చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## "పునరుత్పాదన ఇంధన వనరులు" అనే అంశంపై వ్యాస రచన పోటీలు

**పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా విజయోత్సవలలో భాగంగా ఆదివారం ఉన్నత పాఠశాల విద్యార్థులచే "పునరుత్పాదన ఇంధన వనరులు" అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. మండలం లోని అన్ని పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సీనియర్స్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ రూప్ ఖాన్ పెట్ విద్యార్థిని జి. పల్లవి మొదటి బహుమతి, సిహెచ్ రక్షిత రెండవ బహుమతి, సాధించారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పిహెచ్ఎస్ నస్కల్ నుండి కే. రక్షిత మొదటి బహుమతి, జి. శివ జడ్పిహెచ్ఎస్. నం.1 పరిగి నుండి రెండవ బహుమతి సాధించారు. అదేవిధంగా జూనియర్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ నస్కల్ నుండి నిఖిత మొదటి బహుమతి, కే. స్పందన రెండవ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యం. గోపాల్, పరిగి జడ్పిహెచ్ఎస్ గడి సింగపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. అనంత రావ్,



జడ్పిహెచ్ఎస్ రూప్ ఖాన్ పెట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్. బాలయ్య, జడ్పిహెచ్ఎస్ నం.2 పరిగి ప్రధానోపాధ్యాయులు శంకర్, జడ్పిహెచ్ఎస్ సుల్తాన్ పూర్ ప్రధానోపాధ్యాయులు రమాపతి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల పాల్గొన్నారు.

# పట్టభద్రుల గొంతుకగా పనిచేస్తా

**-గత పాలకులు గ్రాడ్యుయేట్స్ కు చేసిందేమిలేదు**

**-నిరుద్యోగుల గోడు పట్టని పాలకులు**

**-తెలంగాణ స్వరాజ్యం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాచారం చంద్రశేఖర్**

**మెదక్ (ప్రజాజ్యోతి )**

త్వరలో రాబోయే ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా తెలంగాణ స్వరాజ్యం పార్టీ నుంచి పోటీ చేస్తున్నట్లు పార్టీ వ్యవస్థాపకులు నాచారం చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ లోని ద్వారకా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకర్లతో అయన మాట్లాడారు. మెదక్ పట్టణానికి చెందిన తాను కరోనా సమయంలో వేక్ అప్ ఆర్గనైజేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఓటరు నమోదు చేయని అభ్యర్థులు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. గత పాలకులు పట్టభద్రులను, నిరుద్యోగ యువతను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి హడావిడి చేసి పవర్ లోకి వచ్చాక కన్నెత్తి చూడటం లేదన్నారు. మండలి లో ఏనాడూ నిరుద్యోగుల గురించి ప్రస్తావించిన పాపానపోలేదన్నారు. పట్టభద్రులు తమ ఆలోచన విధానాన్ని మార్చుకొని వారి కోసం చట్ట సభల్లో గళం విప్పే అభ్యర్థిని గెలిపించ ుకోవాలన్నారు. తాను ఎమ్మెల్సీ అభ్యర్థి గా బరి లో ఉంటున్నానని, వారి గొంతుకగా



పనిచేస్తానన్నారు.డబ్బు సంచులతో నిరుద్యోగులను మభ్యపెట్టేందుకు కార్పొరేట్ పెట్టుబడుదారులు వస్తున్నారని, వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. తన వద్ద డబ్బులు లేకపోయినా పట్టభద్రుల కోసం ప్రశ్నించే తత్వం ఉందన్నారు.వారి హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటాలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నానన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత గా తనకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో తెలంగాణ స్వరాజ్యం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగల్ల సందీప్ కుమార్, జిల్లా నాయకులు రవి కిషోర్, ప్రభాకర్, బాలు, సాయిరాం, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## బాల మల్లేష్ భౌతిక దేహానికి నివాళులు అర్పించిన పరిగి సీపీఐ నాయకులు



పరిగి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):

హైదరాబాద్ లో సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో సీపీఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ భౌతిక దేహానికి పరిగి సీపీఐ నాయకులు పీర్ మహమ్మద్, ఎం.వెంకటేష్, చెన్నయ్య, చంద్రయ్య, నివాళులు అర్పించారు.

## పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి



కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 1

ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మాటూరు శాఖయ్య కొడిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేశం ఆధ్వర్యంలో ఆదివారం రోజున గత తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్యకు కొడిపల్లిలోని ముదిరాజ్ సంఘం భవనంలో మరియు బస్టాండ్ ప్రాంగణంలో కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గౌడ్పర్ల బాలేష్ ప్రధాన కార్యదర్శి ఇట్ల బోయిన లక్ష్మణ్ కోశాధికారి గౌడి చర్ల పాండు బర్ల సత్యనారాయణ బుజరంపేట దుర్గేష్ మహేష్ గుడ్డంల సాయి బెస్తశాఖయ్య లచ్చయ్య కిష్టయ్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో రద్దీ శ్రీ తునికి నల్ల పోచమ్మ ఆలయం



కొడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 1

మెదక్ జిల్లా కొడిపల్లి మండల పరిధిలో ని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వందలాదిగా భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం నూతన వస్తువులు సమర్పించారు భక్తులకు ఆలయ పూజారి శివప్ప రాజేష్ శర్మ తీర్థప్రసాదాలు అందించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో రంగారావు జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు

# పాఠశాలలకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పన





-తొలి రోజు విజయవంతంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

-పునరుత్పాతక ఇంధన వనరుల అనే అంశంపై వ్యాచరచన పోటీలు

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి )

ప్రత్యామ్నాయ ఇంధన వనరులు" అనే అంశంపై నిర్వహించిన వ్యాచరచన పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మొదటి రోజులో భాగంగా ధ్యాన్ చంద్ చౌరస్తా తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల కళాశాల మరియు పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నీలకంఠం, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, సంబంధిత ఉపాధ్యాయులతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈరోజు విద్యా దినోత్సవం 21 మండలాల్లో పునరుత్పాదక ఇందన వనరులు అనే అంశంపై విద్యార్థినులకు వ్యాచరచన నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు మెమొంటో, ప్రశంసా పత్రాలతో సత్కరించడం జరిగిందన్నారు. విద్యార్థుల సృజనాత్మకత, ఆలోచన శక్తి అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యమని కలెక్టర్ అభివర్ణించారు. ప్రజా ప్రభుత్వంలో విద్యా శాఖకు సంవత్సర కాలంలో చేసిన ప్రభుత్వ చర్యలను తెలిపి వాటిని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. పాఠశాలలకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పన, ఉచిత విద్యుత్, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు, పండిట్స్ పీఈటీలు అప్ గ్రేడేషన్, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జిల్లాలో 562 పాఠశాలల్లో 20 కోట్ల రూపాయల వ్యయంతో మౌలిక వసతులు మెరుగు పరచడం జరిగిందని చెప్పారు, మండల విద్యాశాఖ అధికారి నియామకం గతంలో ముగ్గురు మాత్రమే ఉన్న మండల విద్యాశాఖ అధికారులు ఇప్పుడు ప్రతి మండలానికి ఒకరు చొప్పున 21 మండలాల్లో వీరిని నియమించడం జరిగిందన్నారు, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నియామకాల్లో భాగంగా, 617 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, 1681 మంది ఉపాధ్యాయులకు బదిలీలు జరగగా డీఎస్సీ -2024 ద్వారా 270 మంది కొత్త ఉపాధ్యాయులు నియామకాలు జరిగాయన్నారు. ఉచిత ఏకరూప దుస్తులు 78,288 మంది విద్యార్థులకు రెండు జతలు ఉచిత యాక రూపు దుస్తులు పంపిణీ చేశామన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీలో భాగంగా 8 లక్షల 2928 మంది విద్యార్థులకు 6,61,355 ఉచిత పాఠ్య పుస్తకాలు,1,29,125 ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు, పాఠశాల నిర్వహణ గ్రాంట్ లో భాగంగా 1,51,98 వేల రూపాయలు మూడు నెలలకు గ్రాండ్ రూపంలో మంజూరు చేశారని చెప్పారు. డైట్ మరియు కాస్మెటిక్ చార్జీలు పెంపుదల లో భాగంగా డైట్ చార్జీలు గతంలో ఉన్న లిలి దానికంటే 40% అధికంగా పెంచడం జరిగింది అన్నారు, కాస్మెటిక్స్ చార్జీలు గతంలో కంటే 250 శాతం పెంచడం జరిగింది అన్నారు.

## రాజా యోగాలయ ఆశ్రమంలో జరిగిన యజ్ఞ పూజలో పాల్గొన్న శివశక్తి టీం

జహీరాబాద్, డిసెంబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )

ఆదివారం పెద్దలు పూజ్యులు రాచయ్య స్వామి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రాజా యోగాలయ ఆశ్రమంలో జరిగిన యజ్ఞ పూజలో బీజేపీ సీనియర్ లీడర్ మరియు శివ శక్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి పండాల్ పాల్గొనడం జరిగింది. తదనంతరం రాజా యోగాలయ వారు శాల్వతో జ్యోతి పండాల్ ని సన్మానించడం జరిగింది. ఆ తర్వాత శివ శక్తి జిల్లా అధ్యక్షులు శ్యామ్ రావు శివశక్తి టీం చేస్తున్న సేవల గురుంచి మాట్లాడటం జరిగింది. ఆ తర్వాత మహిళలకు సంభందించిన కొన్ని అంశాల గురించి జ్యోతి పండాల్ కూడా మాట్లాడటం జరిగింది. ఆ తర్వాత అక్కడికి వచ్చిన పెద్దలందరికితో పాటు రచయ్య స్వామి వారు కూడా హిందూ ధర్మం మరియు పూజల విశిష్టల గురుంచి కూడా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ లీడర్



మరియు శివశక్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి పండాల్, శివశక్తి జిల్లా అధ్యక్షులు శ్యామ్ రావు, రాచయ్య స్వామి, రేఖ, రాజా యోగాళయ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నారాయణఖేడ్:



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం2008-2009 సంవత్సరానికి సంబంధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జోగిపేట లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 14 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం వారి యొక్క యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. చదువుకున్న పాఠశాల తరగతి గదులను చూసి భావోద్వేగానికి గురయ్యారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చాలా రోజులు తర్వాత కలుసుకోవడం చాలా ఆనందదాయకం అని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాగే కలుసుకుందామని ఒకరినొకరు అనుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరేష్, విద్యాసాగర్, ప్రతాప్ , తోఫిఖన్, లక్ష్మణ్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోధనేతర అంశాల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

**– తపస్ రాష్ట్ర కార్యదర్శి సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దుభాషి భాస్కర్**

**జహీరాబాద్, డిసెంబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సంగారెడ్డి జిల్లా కార్య నిర్వాహకవర్గ సమావేశం జిల్లా కార్యాలయం మాధవ సదన్ లో ఆదివారం జిల్లా అధ్యక్షులు దత్తాత్రి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జ్ దుబాషి భాస్కర్ హాజరై మాట్లాడుతూ. రాష్ట్రంలో ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగిస్తూ బాధ్యులను చేస్తూ భయ భ్రాంతులకు గురి చేయడం తగదని అన్నారు. సమావేశానికి హాజరైన అర్ ఎస్ ఎస్ విభాగ్ సహా కార్యవహా నర్సిములు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని తపస్ కార్యకర్త అందరికి ఆదర్శ0గా ఉండాలని అన్నారు. రాష్ట్ర సహ కోశాధికారి భాస్కర్ దేశ్ మాట్లాడుతూ డిసెంబర్ నెల 17 న హైదరాబాద్ లో జరిగే ధర్మాగ్రహ దీక్షలో జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు దత్తాత్రి, ఆడివప్ప




రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బస్వరాజ్, నర్సింహా రెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ జిల్లా కోశాధికారి రమేష్, జిల్లా సంఘటన కార్యదర్శి మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, విజయ కుమార్, చంద్రశేఖర్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నారు

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి.**

**నారాయణఖేడ్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో ప్రజలు చేరుతున్నారని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి అన్నారు.అదివారం కంగ్టి మండల పరిధిలోని రాజారాం తండా లో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై ఎమ్మెల్యే స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు, మాట ఇస్తే మాట తప్పని ప్రభుత్వం ఏదైనా ఉంది అని అంటే అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మణిరాం, పండరి, మలాఖాన్, శుభాష్, గురుదాస్, గోపాల్, సురేష్, చేరినారు, మరియు ఈ కార్యక్రమం లో వారి తో పాటు



పల్లవి పరశురాం మాజీ సర్పంచ్, ఖీరు నాయక్ మాజీ సర్పంచ్, గంగారం మాజీ ఎంపీటీసీ, మనిరం, మన్న నాయక్, బాబు, నందేవ్, రవి, రాంకిషన్, కిషన్, దుంసింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో వ్యాస రచన పోటీలు: ఎంఈవో ఎన్. శ్రీనివాస్

**సిర్గాపూర్ డిసెంబర్ 01(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో ఆదివారం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ...మండల స్థాయి రీనివబుల్ ఎనర్జీస్ అనే అంశంపై వ్యాస రచన పోటీలు టి.టి.డబ్ల్యూ.ఆర్.ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఇందులో మండల స్థాయిలోని ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆంగ్ల మాధ్యమంలో మొదటి స్థానంలో టి.టి.డబ్ల్యూ.ఆర్.ఎస్ అఖిల్ రాథోడ్, రెండవ స్థానం జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల సిర్గాపూర్ ముత్యపు సాక్షి, మూడవ స్థానం టి.టి.డబ్ల్యూ.ఆర్.ఎస్ నాల్లవాగు ఎస్.హరినాథ్ గౌడ్. తెలుగు మాధ్యమంలో మొదటి స్థానం కేజీబీవీ కె.అంబిక, రెండవ స్థానం కేజీబీవీ సిహెచ్.అక్షయ, మూడవ స్థానం కేజీబీవీ జె.అధితి సిర్గాపూర్ సాధించారు.



పోటీల్లో పాల్గొని విజయం సాధించిన అందరికీ మండల విద్యాధి కారి ఎస్.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.పోటీలు నిర్వ హించిన టి.టి. డబ్ల్యూ.ఆర్.ఎస్ ప్రిన్సిపాల్ శైలజ, ఉపాద్యాయులు మహేందర్ ఎస్ఏ ఆంగ్ల సిర్గాపూర్, బార్దే విఠల్ టి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్ నల్లవాగు, కేజీబీవీ సి.ఆర్.టి లందరికి ఎంఈవో ధన్యవాదాలు తెలిపారు.

# నేడు పరిశ్రమ ప్రారంభానికి రానున్న సీఎం రేవంత్ రెడ్డి...

**– ములుగు మండలం బండ తిమ్మాపూర్ గ్రామ శివారులో కోకా కోల పరిశ్రమ ప్రారంభం**

**మనోహరాబాద్, డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి )**



సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని బండ తిమ్మాపూర్ గ్రామ శివారు లో కోకా కోల పరిశ్రమను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సోమవారం ప్రారంభించనున్నారు. సిద్దిపేట్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి, తెలిపారు. మాజీ శాసనసభ్యులు నర్సారెడ్డి మాట్లాడుతూ సోమవారం కోకా కోల పరిశ్రమ ప్రారంభానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలకనున్నారు. గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశ్రమ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నటువంటి కార్యక్రమం విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేశ్వర మందిరంలో కార్తీక దీపోత్సవం



**జహీరాబాద్, డిసెంబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 01 న ఆదివారం రోజు సాయం కాలం 6గంటలకు మన భక్త మార్కండేశ్వర మందిరమున కార్తీక దీపోత్సవ కార్యక్రమము నిర్వ హించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ కార్యదర్శి కర్దాస్ మనోహర్ , ట్రెజరర్ గడ్డం నాందేవ్, గూడ జగన్ మరియు జిల్లా పద్మశాలి మహిళ సంఘం ఉపాధ్యక్షులు పండాల సుప్రియ,కొండవసంత, ప్రధాన కార్యదర్శి శ్యామల మరియు మహిళలు కర్దాస్ రేణుక ,కరదాస్ గీత ,నీలి సంధ్య ,లతిక ,గొంటెల లత, గూడ విజయలక్ష్మి ,చుంచు సోనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్రమ వాసులకు పాల్పడుతున్న దేవా దాయ ధర్మాదాయ శాఖ అధికారులు





**జహీరాబాద్, డిసెంబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ ఝూరసంఘం మండల కేంద్రంలో గల శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో గత 4 నెలల క్రితం బహిరంగ వేలంపాట ద్వారా ఝరసంగాం గ్రామానికి చెందిన కొమరి గోపాల్ కి దక్కడం జరిగింది. అనంతరం కొన్ని నెలలు తిరగకుండానే ఆలయ ఈవో అట్టి వేలంపాటను రద్దు చేయడం జరిగింది. వేలంపాట సమయంలో కట్టిన దరావతు సొమ్మును మొత్తం వెనక్కి ఇవ్వకుండా నేను కేతకీ ఆలయం ప్రాంగణంలో పార్కింగ్ పేరుతో పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో అక్రమ వసూళ్లకు పాల్పడడం జరుగుతుంది. ఇట్టి విషయం పై ఆలయ ఈవో ని కోరగా దురుసుగా మాట్లాడుతూ సమాధానం ఇవ్వడం జరిగింది. దీనిపై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోగలరని భక్తులు కోరుతున్నారు.

## చదువుతోనే ఎదుగుదల జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ హవెలి ఘనపూర్ (ప్రజాజ్యోతి )

మనిషికి చదువు వల్లనే జ్ఞానం వస్తుందని, చదువుతూనే ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రజా పాలన, ప్రజా విజయోత్సవం లో భాగంగా ఆదివారం హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరైనారు. వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. బుక్ ఫేర్ ను సందర్శించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ గల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండలన్నారు. అన్ని రకాల అవకాశాలు అందుపుచ్చుకొని ఉన్నత మార్గాలకు వెళ్లాలన్నారు.

## కీ.శే మురికి అంజమ్మ వర్ధంతి సందర్భంగా అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమం

–అన్న ప్రసాద దాతలు మురికి శ్యాంసుందర్ రావు అరుణ దంపతులు

మర్కూక్ డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి )





సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజు కీ.శే మురికి అంజమ్మ గారి వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు మురికి శ్యాంసుందర్ రావు అరుణ దంపతులు వారి కుటుంబ సభ్యులు అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పితృదేవతల పేరు మీద అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమానికి విచ్చేసి అన్న ప్రసాదం స్వీకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతి సంతోష్, బేల్దే కృష్ణమూర్తి, బేతి వెంకటరెడ్డి, బచ్చు ఆంజనేయులు, బేతి కిష్టారెడ్డి, ఉప్పరి నర్సింగరావు, బేతి భాను ప్రకాష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి గీత పోటీలకు ఎంపికైన అక్షర పాఠశాల విద్యార్థి విష్ణుప్రియ

జగదేవపూర్ డిసెంబర్01 (ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం జిల్లా స్థాయి గీత పోటీలను నిర్వహించగా జగదేవపూర్ లో గల అక్షర పాఠశాల నుండి విష్ణుప్రియ, జ్ఞాన శ్రీ, ప్రణయ్ లు జిల్లా స్థాయి పోటీలకు ఎన్నిక అయ్యారు. కాగా ఆదివారం సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర పోటీల్లో కూడా అక్షర పాఠశాల విద్యార్థి విష్ణుప్రియ ఎంపికై రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. సిద్దిపేట స్థాయిలో జ్ఞానశ్రీ మూడవ స్థాయిలో నిలవగా ప్రణయ్ పాల్గొన్నారు. జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకువచ్చిన విద్యార్థుల ను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

# ఘనంగా శ్రీమతి జె.ఈశ్వరీబాయి 106వ జయంతి వేడుకలు

– పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి

– జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా.సిద్దం ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్, డిసెంబర్ 01( ప్రజా జ్యోతి న్యూస్)



హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జె.ఈశ్వరీబాయి 106 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం. ప్రభాకర్, జూపల్లి కృష్ణ రావు, టీపీపీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.జె.గీతారెడ్డి తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు, సాంస్కృతిక సారథి చైర్మన్ మరియు జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బోరు వేసి నీటి కష్టాలు తీర్చిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య

– పదవి ఉన్నా,లేకున్నా ప్రజలకు అండగా ఉంటానన్న నాయకుడు

– నీటి కష్టాలు తీర్చడంతో కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

మర్కూక్ డిసెంబర్ 01(ప్రజాజ్యోతి )



మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ కాలనీ లో గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఎలాంటి నీటి కరువు లేకుండా ఉండేదని,ప్రస్తుతం గ్రామంలో నీళ్లు చాలీచాలని నీళ్లు వస్తున్నాయి. నీళ్లు సరిపోతలేవని డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు సమావేశం నిర్వహించుకొని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన తుమ్మల కనకయ్యను కలసి తమ బాధను వెల్లడించి బోర్ వెయ్యాలని కోరారు. వారి సమస్యకు తుమ్మల కనకయ్య వెంటనే స్పందించి డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల కోరిక మేరకు,ఆదివారం రోజు నూతన బోరును వేయించి డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల కోరికను తీర్చారు. అడిగిన వెంటనే డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల నీటి కష్టాలు తీర్చిన తుమ్మల కనకయ్యకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు .అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నడూ ఈ విధంగా జరగలేదని నీటి అవసరాలు మిషన్ భగీరథ పథకం ద్వారా ఎప్పటికప్పుడు తీర్చిందని, ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం కనీసం ప్రజలను పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చల జహంగీర్, పుట్ట సత్య నారాయణ, పుట్ట కిష్టయ్య, పుట్ట దయా నంద్, పుట్ట కిష్టయ్య, పందెమైన స్వామి, పర్వతలు, కిష్టయ్య, మల్లేశం, మహేందర్, ఇస్తారి, వెంకటేష్, ప్రవీణ్, భాస్కర్, శ్రీను అశోక్, ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు సింహ గర్జనకు తరలిన మాల మహానాడు శ్రేణులు





గజ్వేల్ డిసెంబర్ 01(ప్రజాజ్యోతి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం నుండి మాల మహానాడు శ్రేణులు హైదరాబాద్ పెరెడ్ గ్రౌండ్ లో జరిగే మాల సింహ గర్జనకు గజ్వేల్ నుండి భారీగా తరలి వెళ్లారు, గజ్వేల్ నడి బొడ్డున ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి బయలు దేరడం జరిగింది ఈ కార్యక్రమనికి నేతృత్వం వహిస్తున్న మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ మాలలు తెలంగాణ రాష్ట్రములో అత్యధికంగా ఉన్నారు, మాలల చరిత్ర ఎవరు చేరిప వేయలేరు అని మాల ల మీద చేస్తున్న విషప్రచారం మానుకోవాలి అని ఎన్నో ఉద్యమాలకు మాలలు నేతృత్వం వహించారు సమాజ హితం కోరే వ్యక్తులు వారు అని అన్నారు తెలంగాణ ఉద్యమం సమయములో కూడా మాల లు ముందు ఉండి ఉద్యమం చేశారు అని గుర్తు చేశారు ,దేశాన్ని పెత్తందార్లు పరిపాలించాలని,ఆనాటి నుండి విభజించు పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తున్నారు నేడు అదే జరిగింది అని వర్గీకరణ పేరుతో అగ్రవర్ణాలు రాజకీయ పబ్బము గడుపుతున్నారు, నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లకు మాత్రమే ఈ రాజకీయ పార్టీలు అమలు చేస్తున్నవి తప్ప ఎ ఒక్క అగ్ర పార్టీ నాయకులు రిజర్వేషన్లు పెంచే ప్రయత్నం చేయలేదు వారికి మాల మాదిగలు కలిసి ఉంటే వారి రాజకీయ భవిష్యత్తు శూన్యము అని తెలిసి వర్గీకరణ ద్వారా మాల మాదిగలను వీడియో కొడుతున్నారు, మాలలకు జరుగుతున్న ఆర్థిక ,సామాజికంగా ,రాజకీయ అన్యాయాలకు ఎదిరించ డానికి ఈ మాలల బహిరంగ సభ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు చిప్పల యాదగిరి, బండారు దేవేందర్, నాయకులు మన్నె కృపానందం, గంట సత్యనారాయణ, కుక్కల శ్రీనివాస్, ఎడ్ల భూమయ్య , మంగోల్ అనిల్, నిరుడు ప్రవీణ్, సత్యనారాయణ, మన్నే అరుణ్ కుమార్, శేఖర్ ,మలేష , చిప్పల యాదగిరి, తుమ్మ యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీకి రక్తదానం

**-బ్లడ్ కోసం అర్ధరాత్రి 2 గం.స్పందించిన యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్01:**



నారాయణపేట జిల్లా మద్దూర్ మండలానికి చెందిన శ్వేత డెలివరీ కోసం పాలమూరు జిల్లా ఎస్ వి ఎస్ హాస్పటల్ లో అడ్మిట్ అవ్వగా ఆమెకు రక్తం తక్కువగా ఉంది వెంటనే బ్లడ్ ఎక్కించాలి లేదంటే హైదరాబాద్ గాంధీ హాస్పటల్ కి పంపించాలి అని డాక్టర్స్ చెప్పడంతో కుటుంబ సభ్యులు ఓ-విఈ బ్లడ్ కోసం వెతికారు. పాలమూరు లో బ్లడ్ బ్యాంకులలో ఎక్కడ దొరకక పోవడంతో ఎస్ వి ఎస్ హాస్పటల్ గైనకాలజిస్ట్ స్నేహ మేడం యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు కి సమాచారం ఇవ్వడంతో అందుబాటులో ఉన్న సోను టీం వెంటనే స్పందించి బ్లడ్ ఇపించడం జరిగింది. ఒక నిండు గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసిన దీపక్ కి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, సోనూసూద్ శివ, దీపక్ నవీన్, రమేష్ పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా కు108'నూతన నాలుగు అంబులెన్సులు వాహనాలు




**నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి డిసెంబర్01:**

నారాయణపేట జిల్లాలో ప్రమాద సమయాల్లో అపర సంజీవనిగా సేవలం దించే '108' నూతన వాహ నాలు జిల్లాకుమరో నాలుగు అంబులెన్సులు రాను న్నాయి. జిల్లాలో కొన్ని చోట్ల 108 వాహనాలు లేక ఇతర మండలాలపై ఆధారపడుతు న్నాయి. పక్క మండ లాల్లో వాహనాలు అందుబాటులో లేన ప్పుడు అత్యవసర పరి స్థితుల్లో సేవలు అందక పలువురు ప్రాణాలు కోల్పోతు న్నారు. అలాంటి పరిస్థితి రాకుండా ప్రతి మండలా నికి ఓ 108 అంబులెన్స్ ఉండేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మన నారాం పేట్ జిల్లాకు ఊట్కూర్, దామరగిద్ద, నర్వ మాగనూరు, మండలాలకు నూతన అంబులెన్సు రానున్నాయి. డిసెంబరు 2న హైదరాబాద్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నారు. నారాయణపేట జిల్లాకు నూతన108 నాలుగు అంబులెన్సుకేటాయించినట్లుగాసమాచారంప్రతి అంబులెన్స్వాహనానికి ఆరుగురు సిబ్బంది ప్రతి వాహనంలో ఇద్దరు పైలట్లు, ఇద్దరు టెక్నీషియన్లతోపాటు వీరికి రిలీవ్ ఇచ్చేం దుకు మరో పైలట్, ఓ టెక్నీషియను ఇప్పటికే అధికారులు నియమించి ఆయా మండలాలకు కేటాయించారు.రేపు హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారని సమాచారం ఉందని,108జిల్లా కోఆర్డినేటర్ రాఘవేంద్ర తెలిపారు

## ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుందాం

**-రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బద్మి శివకుమార్**

**జడ్చర్ల డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)**



సమిష్టి కృషితో బాదేపల్లి జెడ్పిహైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేద్దామని రాష్ట్ర సంగీత నాటక అకాడమి మాజి చైర్మన్ బద్మీ శివకుమార్ పిలుపునిచ్చారు.ఆదివారం జెడ్పిహైస్కూల్లో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1925లో ప్రారంభమైన హైస్కూల్ వచ్చే ఏడాది 100 ఏళ్లు అవుతున్న సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిద్దామన్నారు. అందుకు పూర్వ విద్యార్థులు అందరి సహకారం తీసుకుందామన్నారు. అదీ విధంగా ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజి ప్రజాప్రతినిధులు, ఎన్ఆర్ఎలు, వ్యాపారవేత్తలు, మేధావుల సలహాలు సూచనలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వందేళ్లు అవుతున్న సందర్భంగా అందుకు తగినట్లుగానే ఉత్సవాలు నిర్వహించు కుందామని పూర్వ విద్యార్థులు పెద్ది పెంటయ్య, కాట్రపల్లి లక్ష్మయ్య, ఎడ్ల సుదర్శన్ గౌడ్, అమరవాది విశ్వనాథం, జగదీశ్వర్, ఇంజనీర్ నర్సింహులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఉత్సవాలను వచ్చే ఏడాది నవంబర్ మాసంలో నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమయం ఎక్కువగా తీసుకుని అందరిని భాగస్వాములు చేయాలని, అందుకు ముందుగా కో ఆర్డినేషన్ కమిటిని వేసుకోవాలని నిర్ణయించారు. కమిటి ద్వారా ఉత్సవాల నిర్వహణకు ముందుకు వెళ్లాలని తీర్మాణించారు. దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఒకతాటిపైకి తీసుకువచ్చేందుకు కృషిచేద్దామని అభిప్రాయాలు వ్యక్తపరిచారు. ఈనెల 14న నిర్వహించే సమావేశానికి పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చేందుకు ప్రయత్నించాలని, చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకుందామని పూర్వ విద్యార్థులు వి.కృష్ణ, రమణాచార్య,ఇబ్రహీం, గోపాల్,ఆనంద్,కిట్టు, వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

## ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ





**-రైతు పక్షపాతి ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం: మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. కేవలం 25 రోజుల్లో 21 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు.పాలమూరు లో శనివారం జరిగిన రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉమ్మడి జిల్లా రైతన్నలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్లో మూడు రోజులపాటు జరిగిన రైతు పండుగ ముగింపు కార్యక్రమంలో రైతన్నలు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రివర్గ సహచరులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగిందన్నారు. దాదాపు 18 వేల కోట్ల రూపాయలతో 22 లక్షల రైతు కుటుంబాలకు ఇప్పటికే రుణమాఫీ చేయగా, తాజాగా ఈ వేదిక నుంచి మరో 3,13,897 మంది రైతు కుటుంబాలకు రుణ మాఫీ చేస్తూ అందుకు అవసరమైన 2747.67 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి విడుదల చేశారని అన్నారు.తాజాగా విడుదల చేసిన నిధులతో రాష్ట్రంలో మొత్తంగా 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ జరిగింది. ఈ నిధులను విడుదల చేయడంతో పాటు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎంగారు వర్చువల్ గా ప్రారంభించారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ప్రతి ఏడాది 20 వేల కోట్ల చొప్పున రానున్న నాలుగేళ్లలో లక్ష కోట్ల రూపాయలతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహిళా సమాఖ్య కోసం 255 కోట్ల రూపాయలను విడుదల చేశారని చెప్పారు. ప్రజా ప్రభుత్వానికి ఇకనుంచి రైతులే బ్రాండ్ అంబాసిడర్లు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించిదం జరిగిందన్నారు. రైతే రాజు అని ప్రభుత్వం రైతన్నలకు రుణమాఫీ చేయడంతో పాటు వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అన్న పరిస్థితుల నుంచి రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించడమే కాకుండా ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇచ్చిన సందర్భంలో రైతు పండుగ చేసుకుంటున్నామన్నారు.గ్రీన్ చానెల్లో నిధులు విడుదల చేయించి ఉమ్మడి పాలమూరు జిల్లాలో 20 లక్షల ఎకరాలకు నీళ్లు పారించే బాధ్యత తీసుకుంటామన్నారు. కొడంగల్ రుణం తీర్చుకోవాలని 1300 భూ సేకరణ చేసి పరిశ్రమలు స్థాపించి 25 వేల మంది మహిళలకు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రయత్నం చేస్తుంటే కొందరు అడ్డుపడుతున్నరని అన్నారు. అమాయకులను రెచ్చగొడుతున్నరు అలాంటి వారి ఉచ్చులో ప్రజలు పడవద్దని ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి విజ్ఞప్తి చేశారు. రైతు పక్షపాతైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా రైతులకు అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము ప్రజల్లో మన్నల పొందుతున్న ప్రభుత్వం పట్ల ప్రతిపక్ష పార్టీలు అసూయతో అక్కస్సుతో బురద జల్లుతున్నాయి దశాబ్ద కాలం పాటు రైతులను పట్టించుకోకుండా వ్యవసాయం దండగ అన్నవాళ్లు రైతుల పట్ల ప్రేమగా నటిస్తున్నారన్నారు. వారి నటనలను రైతులు గమనిస్తున్నారు , ప్రభుత్వం పై బురదజల్లే పని మానుకొని ప్రాంతానికి అభివృద్ధి కొరకై సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీలను ఆయన కోరారు. మాగనూరు హై స్కూల్ లో జరిగిన మధ్యాహ్నం భోజనం లో జరిగినటువంటి అవకతవకలను కారకులైన వారిని వెంటనే గుర్తించి కుట్రను చేదించి దోషులను సమాజం ముందుకు తీసుకొస్తామన్నారు. ఈ విలేకరుల సమస్యల్లో మాజీ జెడ్పిటిసి జి .లక్ష్మారెడ్డి ,మాజీ ఎంపిపి చంద్రకాంత్ గౌడ్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.గణేష్ కుమార్, నాయకులు కట్ట సురేష్ కుమార్, గడ్డం రమేష్ ,ఫయాజ్ ,కోళ్ల వెంకటేష్ ,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 నాణేలను తిరస్కరిస్తున్న వ్యాపారులు

**-ఆర్బీఐ నిబంధనలు పట్టని వ్యాపారులు**

**-ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

నాగర్ కర్నూల్,డిసెంబర్ 01(ప్రజా జ్యోతి)




వ్యాపారులు కొనుగోలుదారులు ఇచ్చే రూ.10 నాణ్యాలు తీసుకోవాలని లేకపోతే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఆర్బీఐ తాజా ప్రకటన జారీ చేసిన సంగతి విధితమే.కానీ దీనికి విరుద్ధంగా వ్యాపారులు రూ.10 నాణేలు తిరస్కరిస్తున్నారని పొరుగు రాష్ట్రాలలో చెల్లుబాటులో ఉన్నాయని మన రాష్ట్రంలో ఎందుకు చెల్లుబాటు కావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు జీవనోపాధిని వెతుక్కుంటూ మన రాష్ట్రానికి వలస వస్తూ ఉంటారు, వారు ఆ రాష్ట్రంలో చెల్లుబాటులో ఉన్న రూ.10 నాణేలు ఇస్తుంటే మన వ్యాపారులు తిరస్కరిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఆర్.బి.ఐ ఉత్తర్వుల మేరకు అన్ని వ్యాపార కేంద్రాలలో రూ.10 నాణేలు చెల్లె విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి వ్యాపారులకు,వినియోగదారులకు అవగాహన కల్పించాలని,డిజిటల్ మనీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఫోన్ పే, గూగుల్ పే,పేటీఎం కు అలవాటు పడి రూ. 10 తోపాటు కొద్దిగా తిరిగిన నోట్లను వ్యాపారులు తిరస్కరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డిజిటల్ పేమెంట్లు తెలియని వారు తమ వద్ద ఉన్న నాణేలను,చిరిగిన నోట్లను ఏం చేయాలో తెలియక సందిగ్ధంలో ఉన్నారు.రూ.10 నాణేలు చెల్లుబాటులో ఉన్నాయని వాటిని తిరస్కరిస్తే ఐపిసి సెక్షన్ 124 ప్రకారం ఫిర్యాదు చేయాలని,విచారణలో రుజువైతే మూడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని ఆర్బీఐ ఉత్తర్వులలో పేర్కొంది.ప్రజలకు,వ్యాపారులకు అవగాహన కల్పించి రూ.10 నాణ్యాలు తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**-పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జీవీ రమేష్..**

**-జాతీయ సేవా పథకంలో భాగంగా పశు వైద్య శిబిరాలు..**

కల్వకుర్తి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):



పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జీవి రమేష్ కోరారు.పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్,పశు వైద్య,పశు సంవర్ధక శాఖ,విజయ డెయిరీల ఆధ్వర్యంలో ఆదివారం కల్వకుర్తి మండలంలోని యంగంపల్లి, కుర్మిద్ద గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డా"ఉదయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య శిబిరాల్లో పాడి రైతులు ఎదకు రాని పశువులకు,చూడి నిలవని పశువులకు,గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు, దీర్ఘకాల వ్యాధులు ఉన్న పశువులకు శస్త్ర చికిత్సలతో పాటు పశువులకు ఉపయోగపడే విధంగా నిపుణులైన అధ్యాపకులచే పరీక్షించి చికిత్సలు చేస్తామని తెలిపారు.కల్వకుర్తి ప్రాంతంలో ఎక్కువగా బాహ్య పరాన్న జీవుల బెడద ఎక్కువగా ఉంది దీని వలన పశువులు నీరసించి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. బాహ్య పరాన్న జీవులను నియంత్రించినట్లయితే పశువులలో ఉత్పత్తితో పాటు పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచవచ్చని ఆయన సూచించారు.జిల్లా అధికారి డా" జి వి రమేష్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతిరోజూ నాలుగు గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. పశువైద్య శిబిరాల్లో 367 పశువులకు గర్భకోస వ్యాధులకు చికిత్స, 72 పశువులకు ఇతర అనారోగ్య చికిత్సలు, రక్త పరీక్షలు, పేడ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జీ డా రమణ, డా"కెసిఎస్ రెడ్డి,డా" రాజేష్,సిబ్బంది నాగరాజ్, శివ, శ్యామ్ వెటర్నరీ అసిస్టెంట్ ఆంజనేయులు, పశు వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విజయ డెయిరీ సిబ్బంది, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

# సింహ గర్జనకు భారీ ఎత్తున తరలిన మాల నేతలు

నాగర్ కర్నూల్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



వర్గీకరణ వద్దు ఎస్సీల ఐక్యతే ముద్దు అనే నినాదంతో ముందుకు వెళ్తామని మాలాల జిల్లా అధ్యక్షులు చెవ్వ మాధవులు అన్నారు. ఆదివారం తిమ్మాజీపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నుండి మాలలు హక్కులను కాపాడేందుకు హైదరాబాదు కు భారీ ర్యాలీ తో పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారన్నారు.ఈ సభకు పెరేడ్ గ్రౌండ్ లో దాదాపు10 లక్షల మందితో మాలల సత్తా చూపించబోతున్నారని అదేవింగా తెలంగాణ రాష్ట్రంలోని 46 లక్షలకు పైచిలుకు మాలలు ఉన్న రాని గుర్తుచేశారు.రాష్ట్రం లోనీ కమ్యూనిటీ పరంగా మాలలు రెండవ నెంబర్ గా ఉన్నారని అందుకే అన్ని రాజకీయ పార్టీల కనువిప్పు కలిగే విధంగా ఈరోజు తెలంగాణలోని మాల లంతా ఏకమై రాజకీయ పార్టీల కతీతంగా మాలల సింహ గర్జన ను విజయవంతం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున మాలలు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాల నాయకులు చెన్నయ్య,తాలూకా అధ్యక్షులు బంగారు,జిల్లా జనరల్ సెక్రెటరీ మహేష్ కుమార్,తాలూకా జనరల్ సెక్రెటరీ రవి,చేగుంట వెంకటయ్య,తిరుపతయ్య, కురుమయ్య,మన్యం, గోపాల్ స్వామి,శివ, చెన్నయ్య,రామకృష్ణ. స్వామి,మాలాల నాయకులు తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



కల్వకుర్తి డిసెంబర్ 1 ( ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో దార సాయమ్మ అనారోగ్యంతో ఆదివారంమరణించింది.విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం తన వంతు మృతురాలి భర్త దార జంగయ్యకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేందర్, నాయకులు కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, ఎముక శ్రీహరి,పెరుమాల్ల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**-బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్..**



కల్వకుర్తి, డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని బీసీ వసతి గృహాలను బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే భోజనం,అల్పాహారం,కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.విద్యార్థులకు వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. వసతి గృహాల్లో కిటికీలు, ఫ్యాన్లు మరుగుదొడ్లు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యత గల ఆహారాన్ని అందించాలని ప్రతి రోజు వంట సామగ్రిని, పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు. చలికాలం దృష్ట వసతిగృహ విద్యార్థులకు,అధికారులు రగ్గులు, గిజర్లు అందిం చడంతో పాటు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు విక్రమ్ గౌడ్, వీరభద్ర, శ్రీనివాసులు, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

# శ్రీ వాణి విద్యానిలయం లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




నాగర్ కర్నూల్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని శ్రీవాణి విద్యా నిలయంలో 2001-02 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విద్యార్థుల సమ్మేళనాన్ని ఆనందోత్సాహాల మధ్య సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, భాగ్యలక్ష్మి,కళావతి,చారి,రవిశంకర్,రామకృష్ణ,లింగమయ్య,రవి,శ్రీకాంత్,రాఘవేందర్,నరోత్తం రెడ్డి,పిఈటి సత్యనారాయణ తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బైకును ఢీ కొట్టిన లారీ వ్యక్తి మృతి

మిడ్జిల్ మండలం లో 167 వ జాతీయ రహదారిపై ఘటన





జడ్చర్ల డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గంలో మిడ్జిల్ మండల పరిధిలోని మున్ననూరు గ్రామ శివారులో 167 జాతీయ రహదారిపై ఆదివారం లారీ బైక్ ఢీకొని దోరూరు గ్రామానికి చెందిన బర్ల శివ కుమార్ (30) సంవత్సరాలు. అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు. తెలిపిన వివరాల ప్రకారం మిడ్జిల్ నుండి దోనూరు వైపు బైకుపై వెళ్తున్న శివకుమార్. జడ్చర్ల నుండి మిడ్జిలు వైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొట్టు కోవడంతో బైక్ పై వెళ్తున్న శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య అంజనమ్మ ఫిర్యాదు మేరకు సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలి

-సీఎం రేవంత్ రెడ్డి కు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు.

నాగర్ కర్నూల్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఏడాదికి రూ.20 వేల కోట్లతో ఉమ్మడి పాలమూరు అభివృద్ధికి నిధులు కేటాయించి నందుకు ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ ముబారక్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ శనివారం రోజు రైతు పండుగ బహిరంగ సభను రైతన్నలు జిల్లాల వారిగా తరలివచ్చి సభ ను విజయవంతం చేశారని అదేవిధంగా అభివృద్ధికి సహకరిస్తానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ఉమ్మడి జిల్లాలో 20 లక్షల ఎకరాలకు సాగునీరు తీసుకువస్తామన్న సంకల్పం పాలమూరు బిడ్డ సీఎంగా ఉండడం పాలమూరు జిల్లాకు గర్వ కారణమన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెండింగ్ పనులన్నీ పూర్తి చేసుకుందామని జిల్లాతో పాటు అన్ని గ్రామల అభివృద్ధితో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం



ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు నాయకత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే విధంగా పనిచేసి రాబోయే నాలుగేళ్లలో ఎన్నికల కు ముందు చెప్పిన హామీలను అమలు చేసి రెండవసారి అధికారంలోకి వస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా ప్రతిపక్షాలు సహకరించి ఉమ్మడి పాలమూరు జిల్లాకు అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ కనబరచాలి...

-ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం...

-జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి...

కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఎవరికి వారు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు రోగాల నిర్ధారణకు పరీక్షలు చేయించుకోవాలని తద్వారా రోగాల నివారణకు చర్యలు గైకొన వచ్చున్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించిన తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు రాజేష్ గౌడ్ ను అభినందించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ దోమలగూడ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి సహకార అందించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ మణిశంకర్ (క్రిటికల్ కేర్ కన్సల్టెంట్), డాక్టర్ సౌరబ్ చిల్లూరు (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాజారెడ్డి (ఇంటర్నల్ మెడిసిన్),



డాక్టర్ జాహ్నవి(డైటీషన్), డాక్టర్ శ్రీనివాస్ (మాస్టర్ ఇన్ ఫిజియోథెరపీ-స్పోర్ట్స్ మెడిసిన్), డాక్టర్ అభిజీయాల్(కడియా లిస్ట్) బి, పీ, ఈసీజీ, షుగర్, కంటి, ఒబేసిటీ, గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్థో, డైటీషియన్, న్యూరో, స్కిలిటన్, మజిల్, అసెస్మెంట్ తదితర పరీక్షలను ఉచితంగా చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంజీవ రావు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కూన సత్యం గౌడ్, నజిరుద్దీన్, శ్రీధర్ ఆచారి, గిరి నాయుడు, అక్బర్, మణి గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, గౌడ సంఘం నాయకులు పి కిషోర్ గౌడ్, విజయకుమార్ గౌడ్, ప్రేమ్ కుమార్, గౌడ్, జి వినోద్ కుమార్ గౌడ్, శివరాం గౌడ్, రాజశేఖర్ గౌడ్, ఎస్ వెంకట్ గౌడ్, నితీష్ గౌడ్, మణికంఠ గౌడ్, పి సాగర్ గౌడ్, భీమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత వైఖరిని ప్రజలకు తెలియపరచాలి...

-స్థానికంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలి...

-ఈనెల 9న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలి...

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :

భారత రాష్ట్ర సమితి మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయం ఈనెల 9న ప్రారంభోత్సవ కార్యాక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం లోని ప్రతీ ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త హాజరుకావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావుతో పాటు పలువురు మాజీ మంత్రులు, జిల్లా పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించేందుకు డివిజన్ ల వారీగా కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్యనాయకులు కృషి చేయాలని సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ ల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి వచ్చేలా చూడాలని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కార్పొరేటర్లకు సూచించారు. అభివృద్ధి పనుల నిర్వహణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్య పూరిత వైఖరిని ప్రజలకు తెలియజేస్తూ స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, నబిహాగౌసుద్దీన్, రోజాదేవి రంగారావు, నియోజకవర్గం కో- ఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ బాబురావు, శ్రీహరి, అధ్యక్షులు, శాఖయ్య, సురేష్ యాదవ్, ఐలయ్య, అంబటి శ్రీను, భిక్షపతి, ఇర్ఫాన్, సంతోష్, సెక్రటరీ వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, హరినాథ్, ఖాజా, నరేష్, తిరుపతి, ఎర్రబెల్లి సతీష్, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముఠాను అరెస్టు చేసిన చందానగర్ పోలీసులు

**శేరిలింగంపల్లి, డిసెంబర్01 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ మందిరం వద్ద ఒడిశా నుంచి నగరానికి గంజాయిని తీసుకువస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన బాలానగర్ ఎస్ఓటీ, చందానగర్ పోలీసులు. ఈ ఘటనకు సంబంధించి మాదాపూర్ డీసీపీ వినీత్, అడిషనల్ డీసీపీ జయరాం, మియాపూర్ ఏసీపీ నరసింహరావు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి హర్యానా రాష్ట్రానికి చెందిన చమన్, బోయిన్ పల్లికి చెందిన శివంపేట ఉమాకాంత్, రాకేష్. అర్జున్ సాయికృష్ణ లు హర్యానా నుంచి నగరానికి గంజాయి తీసుకువచ్చి ఇక్కడ విక్రయించేందుకు ప్రణాళికలు వేసుకున్నారనీ. పక్కా సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ ఓటీ పోలీసులు చందానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చందానగర్ సీఐ పాలవెల్లి సూచనల మేరకు ఎస్సై ఆంజనేయులు, తన సిబ్బంది సహాయంతో గంగారం లోని హనుమాన్ టెంపుల్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్నటువంటి టీఎస్ 22హెచ్ 5068 వాహనాన్ని ఆపి తనిఖీ చేయ్యగా. కారులో రహస్యంగా తరలిస్తున్న గంజాయి బయట పడింది. వారి వద్ద నుంచి



పోలీసులు రూ. 8 లక్షల రూపాయల విలువచేసే 57 కిలోల గంజాయినీ స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ వాహనానికి ఎస్కార్ట్ గా ముందు వెళ్తున్న పల్సర్ బైక్ ను, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. భారీ ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్న చందానగర్ సీఐ పాలవెల్లి,ఎస్సై ఆంజనేయులును డీసీపీ వినీత్ అభినందించారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి కాలనీ అభివృద్ధి పరుస్తాం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**–సీసీ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయల సొంత నిధులు**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సాయి యాక్సిస్ హెూమ్స్ కాలనీలో 60 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలు పట్టణాలుగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. అమీన్ పూర్ మండల పరిధిలోని గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడం మూలంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడంతో పాటు అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు



కావాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే 10 లక్షల రూపాయల సొంత నిధులను అందించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**– గ్రామ అధ్యక్షునిగా వై శ్రీనివాస్**

**– రజక సంఘం బలోపేతానికి కృషి చేయాలి**

**– చేవెళ్ల మండల అధ్యక్షుడు శివకుమార్**

**చేవెళ్ల డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల గ్రామ రజక సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. చేవెళ్ల మండల అధ్యక్షుడు శివకుమార్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, అధ్యక్షతన చేవెళ్లలో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కమిటీని నియమించారు. చేవెళ్ల గ్రామ అధ్యక్షునిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బి శ్రీనివాస్, రాం చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్ కుమార్, గౌరవ అధ్యక్షులు నర్సింలు కృష్ణ, రాజు బాలకృష్ణ ప్రశాంత్, కోశాధికారి గోపాల్ పాండు, నరేష్, సహ కోశాధికారి వెంకటేష్, పాండు, అమర్ సలహాదారులు వెంకటయ్య, మల్లేష్ మహేందర్, జంగయ్య, శ్రీనివాస్ బాలయ్య, అనంతయ్య వెంకటయ్య రామయ్య మధు రాకేష్ శ్రీనివాస్ రాజేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... రజకుల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని నూతన కార్యవర్గానికి సూచించారు. గ్రామ అధ్యక్షులు వై శ్రీనివాస్ మాట్లాడుతూ...తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల రజక సంఘం నాయకులు పాండు, మల్లేష్ యాదయ్య, రాజు, రమేష్, శ్రీనివాస్, శివకుమార్, శంకరయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కీసర/డిసెంబర్/01(ప్రజా జ్యోతి)**



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. నాగారం మున్సిపల్ పరిధిలోని సుర్వి బాబయ్య ఫంక్షన్ హాల్ ఎదురుగా శనివారం రాత్రి పదిన్నర గంటల సమయంలో షియా శరన్ రాయ్ (37) సంవత్సరాలు మార్బల్ షాప్ లో పని ముగించుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది , తీవ్ర గాయాలైన శరన్ రాయ్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు బీహార్ కు చెందిన వ్యక్తిగా గుర్తింపు,సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రధాన రహదారులు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండాలి

**–మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి**



**కీసర/డిసెంబర్/01(ప్రజా జ్యోతి)**

నాగారం పురపాలక సంఘ పరిధిలోని శివాలయం టెంపుల్ నుండి ఎస్వీ నగర్ రోడ్డు వరకు గల రోడ్డును మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి క్లీనింగ్ చేసి ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా 20 వార్డులలో గల మెయిన్ రోడ్ స్లీపింగ్ చేయడం,రోడ్డు యందు గల రాళ్లు మట్టి కుప్పలను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, 20 వ వార్డ్ కౌన్సిలర్ అన్నంరాజు సుమిత్ర సురేష్, 14 వ వార్డ్ కౌన్సిలర్ బీజ్జా శ్రీనివాస్ గౌడ్, అన్ని వార్డ్ లలో నందు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి : కసిరెడ్డి భాస్కరరెడ్డి

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

నేటి బాలురే రేపటి పౌరులు బుడిబుడి అడుగులు వేస్తూ పాఠశాలలో చేర్చాక వారి భవిష్యత్తు గురించి ఉపాధ్యాయుల తో పాటు తలి దండ్రులకు మరింత బాధ్యత పెరుగుతుందని సామాజిక కార్యకర్త 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. లిటిల్ బుడ్డీ ప్రీస్కూల్, చందానగర్ వార్షిక దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయి ఆయన మాటాడుతూ వివేకానంద, భగత్ సింగ్ లు మన పక్క ఇంట్లో కాకుండా మన ఇంట్లో పుట్టాలనే మానసిక దృఢత్వం తలిదండ్రుల్లో రావాలని అంటూ వారిలో ఉన్న నైపుణ్యాన్ని చిన్నప్పటినుండే వెలికి తీయాలని కసిరెడ్డి భాస్కరరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజయం సాధించిన చిన్నారులకు ముఖ్య అతిథి చేతులతో బహుమతులను అందించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్వాతి విద్యాసాగర్ పూట్ల, విద్యాసాగర్, సింగం ప్రమీల, శ్రవంతి మీసాల, వీణా నార తదితరులు, చిన్నారుల తలిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనకు తరలిన నేతలు



**చేవెళ్ల డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):**

మాల మహానాడు ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న మాలల సింహా గర్జనకు నేతలు భారీగా తరలి వెళ్లారు. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామం నుంచి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేరి రాజు, శేరి దర్శన్ ఆధ్వర్యంలో దాదాపు 50 మంది ప్రైవేట్ వాహనాల్లో బయల్దేరారు. అంతకుముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ఒకే అంశంపై భిన్న తీర్పు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతోందని ఆరోపించారు. మాలలకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో నాయకులు జూకంటి కృష్ణ, జగన్, సంకేపల్లి నర్సిములు, రాజు, మహేందర్, కృష్ణ, జూకంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంగారెడ్డిలో బిసి డెడికేటెడ్ కమిటీ అధ్యక్షుడి పర్యటన

**సంగారెడ్డి,డిసెంబరు 1,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ విశ్రాంత ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వర్లు సోమవారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు పై ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వివిధ కుల సంఘాలు స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు రిజర్వేషన్ల అమలు కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ కు తమ వినతులను, ఫిర్యాదులను సమర్పించాలని ఒక ప్రకటనలో కోరారు.

## కార్తీక మాస ముగింపు సందర్భంగా ఆల్ ఇండియా వీరశైవ మహాసభ మహిళా అధ్యక్షురాలు



శ్రీ పొగాకు రుద్రమదేవి గారి ఆధ్వర్యంలో మునిపల్లి మండలంలోని పెద్దారెడ్డి పేట తుల్జభవని గుడి లో అభిషేకం దీపాలు వెలిగించారు హోమం చేశారు. అనంతరం సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో వెలిసిన అతి పురాతన శివాలయాన్ని సందర్శించి అభిషేకాలు నిర్వహించి అనంతరం కార్తీక మాస సందర్భంగా దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా వీరశైవ మహాసభ ఉపాధ్యక్షురాలు గంధం అమరావతి,అన్నపూర్ణ, స్వాతి, అనిత, హైమా, నాగేశ్వరి, శోభక్క రాణి, శ్రీనిత సమాజ పెద్దలు శంకర్ గారు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

**- చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు**

**- ఎంఈఓ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు**

**చేవెళ్ల డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు అన్నారు. ఆదివారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజవాడ శ్రీనివాస్ అధ్యక్షతన మండల స్థాయి వ్యాస రచన పోటీలను పునరుత్పాదక వనరులు అంశంపై ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు పాల్గొన్నారు. ఈ వ్యాసరచన పోటీలకు మండల కేంద్రంలోని అని ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హిమబిందు మాట్లాడుతూ... విద్యార్థులు విద్యార్థి దశ నుంచే పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో అందరూ సమానులేనని అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు స్నేహభావంతో మెలగాలని సూచించారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. మొదటి రెండు బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవుని ఎర్రవల్లి పాఠశాలకు మూడో బహుమతి ప్రభుత్వ పాఠశాల చేవెళ్ల విద్యార్థులు దక్కించుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు చేవెళ్ల ఆలూరు కందవాడ పాఠశాలల విద్యార్థులు పోటీలో గెలుపొంది ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అంతా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రామారావు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సిఆర్పిలు కృష్ణ శంకర్ నరసింహులు శ్రీనివాస్ వివిధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న జరిగే ర్యాలీకి హిందూ బంధువులందరూ అందరూ హాజరు కావాలి

**- హిందూ ఐక్యవేదిక సంగారెడ్డి**

**సంగారెడ్డి,డిసెంబర్ 1,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



గత 4 నెలలుగా బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు,హిందువులవ్యాపారాలపై లూటీలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు, మన దేవాలయాల విధ్వంసం, ఇంకా మన హిందువులపై ,, గోరాతి గోరమైన విధ్వంసం సృష్టిస్తున్నరు బంగ్లాదేశ్ " మత చాందసవాదులు జిహాదీ గ్రూపులు" ఈ దుర్మార్గుల దాడులతో మన హిందూ సోదరులు చెప్పలెని నరకం అను భవిస్తున్నారు, బంగ్లాదేశ్లో మన హిందువులపై జరుగుతున్న దుర్మార్గాలకు నిరసనగా మన మందరము కూడా వాళ్లకు సంఘీ భావంగా ఉద్యమించ వలసిన ఆవశ్యకత ఎంతో ఉంది, కావున కులాలకు అతీతంగా హిందూ సోదరు లందరూ కూడా, 4-12-24 నాడు ఉదయం 11 గంటలకు, సంగారెడ్డి ఇన్స్పెక్షన్ బంగ్లా చేరుకొని. అక్కడి నుండి మనందరం కూడా కాషాయ ధ్వజాలతో పాదయాత్రగా, కలెక్టర్ ఆఫీస్ కి చేరుకొని కలెక్టర్ కి మన నిరసనను తెలియజేసి వినతి పత్రాన్ని సమర్పించాలి. ఇది మొత్తం గంటన్నర ప్రోగ్రాం ఉంటుంది. సోదరులారా, కావున బంగ్లాదేశ్ లోని మన హిందూ సోదరులందరూ పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని రెండు గంటలు మన వ్యాపార సంస్థలను మూసివేసి ఈ కార్యక్రమంలో దయచేసి పాలు పంచుకోవాలని హిందూ ఐక్యవేదిక సంగారెడ్డి జిల్లా.లి కార్యవర్గం కోరింది. ఈ కార్యక్రమానికి మాల ధారణ స్వాములు, కుల సంఘాల పెద్దలు, రాజకీయ పార్టీలు, వాణిజ్య, వ్యాపార సంఘాలు, అన్ని హిందూ సంఘాలు అందరూ రాగలరని వారు కోరారు .

## తెలంగాణ అమరుల స్ఫూర్తి ఉద్యమ ఆకాంక్షలు యువత భవిత పై జరిగే సదస్సు విజయవంతం చేయండి.

**- రా యువత కదిలి రా భవిష్యత్ కు బాటలు వేద్దాం రా కదలి రా**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి )**



తెలంగాణ జన సమితి అనుబంధ సంఘాలు యువ జన సమితి-విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3 న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో "తెలంగాణ యూత్ డే" సదస్సు జయప్రదం చేయండి.ఈ సందర్భంగా ఎర్ర వీరన్న మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి పరిపాలన చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశాము. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేము లేవనెత్తిన జాబ్ క్యాలెండర్ ఏర్పాటు, రెగ్యులర్గా ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, మెస్ బిల్లుల పెంపు, స్కిల్ సెంటర్ల ఏర్పాటు తదితర డిమాండ్లను పట్టించుకోలేదు. కానీ 10 నెలల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వీటిని పరిష్కరించింది. గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను తయారు చేసింది. కానీ ఒక లక్షా యాభైవేల ఉద్యోగాలు భర్తీ చేశామని తప్పుడు ప్రచారం చేసుకుంది. పది నెలల ప్రజా ప్రభుత్వంలో 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. జాబ్ క్యాలెండర్ ద్వారా మరిన్ని నోటిఫికేషన్లను జారీచేస్తుంది. గత బీఆర్ఏస్ పాలనలో ప్రయివేటు, ఐటీ రంగాలలో కూడా తెలంగాణ భూమిపుత్రులకు ఉద్యోగాలు దక్కలేదు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి ఈ రంగాలలో ఉద్యోగ ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులు, యువత తరపున కృతజ్ఞత తెలుపుతున్నాం" అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో యువత సమగ్రాభివృద్ధికై ఒక యువజన విధానం రూపొందించాల్సి ఉంది తెలంగాణ స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజారిటీ ఉద్యోగాలు దక్కేలా ఒక ప్రత్యేక చట్టం రావాలి అలాగే, గంజాయి, డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా తెలంగాణను నిర్మించుకోవాలన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం కోసం రిలే నిరాహార దీక్షలు

**-17 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని ఆర్ఓబి : జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి**

**-పాలకులు అధికారుల చిత్తశుద్ధి లోపం ఘట్కేసర్ ప్రజలకు శాపం**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి**

ఘట్కేసర్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పట్టణ పరిధిలో ఆర్ఓబి నిర్మాణం పనులు పూర్తి చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆదివారం జేఏసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపాలిటీ టౌన్ లో గత 17 సంవత్సరాల నుండి నిర్మాణానికి నోచుకోని రైల్వే వంతెన పనులను కాంట్రాక్టర్ కి ప్రభుత్వం నిధులను వెంటనే విడుదల చేసి రైల్వే వంతెన పనులను పూర్తి అయ్యే వరకు ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈ దీక్షలు సాగుతాయని అన్నారు. జేఏసీ వారు తలపెట్టిన ఈ కార్యక్రమానికి ప్రముఖులు సంఘీభావం తెలిపారు. రిలే నిరాహార దీక్షలో మారం లక్ష్మారెడ్డి, ఎండి సిరాజ్, అల్లు కమలాకర్, సిల్వేరు కిరణ్, బచ్చు ప్రమోద్ గుప్తా శిబిరంలో కూర్చున్నారు. వారికి సంఘీభావంగా మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ సహకార బ్యాంక్ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఘనాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వేముల సంజీవ రెడ్డి, సురేందర్, మహేష్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చింతాల యాదయ్య, కౌన్సిలర్లు బేతాళ నర్సింగ్ రావు, బండారి ఆంజనేయులు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మందాడి శ్రీనివాస్ రెడ్డి, బొంత సుధాకర్, పల్లె విజయ్ గౌడ్, దేవరకొండ రాజా చారి, మడిపడిగే లక్ష్మయ్య, ఎండి నజీర్, బానుక నవీన్, దీకొండ రఘు, సారా మురళి గౌడ్, అనుభయ్, జహంగీర్, కాంగ్రెస్ నాయకులు ఫారూఖ్ భాయ్, సంజీవ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు గురుకుల్ వాకర్ అసోసియేషన్ సభ్యులు, కడప ఈశ్వర్, మేఘనాథ్ రెడ్డి, సారా శ్రీనివాస్ గౌడ్, మందు శ్రీనివాస్, బాబు, కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొని దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు. దీక్ష చేస్తున్న శిబిరం వద్ద ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల




మాధవ రెడ్డి, కౌన్సిలర్లు బేతాళ నర్సింగ్ రావు, బండారి ఆంజనేయులు గౌడ్ దీక్షకు మద్దతుగా తమ పదవులకు రాజీనామా చేస్తామని ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి రైల్వే వంతెన పనులను నిధులను విడుదల చేసి రైల్వే వంతెన పనులు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. త్వరలో ఐక్య కార్యాచరణ కమిటీ ద్వారా ఉద్యమ పంతాలను ప్రకటిస్తామని ఐక్య కార్యదరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పాలకులు అధికారుల చిత్తశుద్ధి లోపం ఘట్కేసర్ ప్రజలకు శాపంగా మరిందని అన్నారు. సంవత్సరాల తరబడి నత్తనడకన సాగుతున్న ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి పనులపై జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షకు సంఘీభావం ప్రకటించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పాలకులుగా ఉన్నవారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చూపాలి తప్పించి నిరసన గళాలను అణిచివేస్తామంటే కుదరదని, 16 సం.లుగా శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల ఘట్కేసర్ బ్రిడ్జి పనులు పూర్తి కాక పరిసర ప్రాంతాల ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని, ముచ్చటగా మూడు ప్రభుత్వాలు మారినప్పటికీ ప్రజల తలరాత మారలేదు, ఫోటోలకు ఫోజులు, అనేక సార్లు కొబ్బరికాయలతో పనులు ప్రారంభించడం తప్పించి బ్రిడ్జి పనులను పూర్తి చేయించే సోయి లేని పాలకులు అధికారుల అలసత్వం సిగ్గుచేటు, ఈ ప్రాంత బిడ్డగా ఇప్పటికే అనేక పర్యాయాలు ఈ సమస్యపై గళాన్ని వినిపించిన నేను ఇక ముందు కూడా తప్పక నావంతు పోరాటాన్ని మీకోసం చేస్తానని అన్నారు బ్రిడ్జి నిర్మాణంలో విలువైన స్థలాలు కోల్పోతున్న వ్యాపారులు, ప్రజలకు న్యాయమైన పరిహారం ఇప్పించడంలో కూడా అలసత్వం ఇక్కడి ప్రజా ప్రతినిధులకే చెల్లింది, ఉక్కు సంకల్పంతో ముందుకు సాగుతున్న జేఏసీ పోరాటం తప్పక ఫలించి వీలైనంత త్వరగా పనులు పూర్తి కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

**-కోర్టు తీర్పు సాకుతో కాలయాపన చేయొద్దు**

**-రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

**-విజయవంతంగా సికింద్రాబాద్ జర్నలిస్టుల సమావేశం**

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి )

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై రాష్ట్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను సాకుగా చూపి గత ప్రభుత్వం లాగా అన్యాయం చేయొద్దని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సికింద్రాబాద్ నామాలగుండు సమీపంలోని బీఎన్ ఆర్ గార్డెన్స్ లో సికింద్రాబాద్ నియోజకవర్గం జర్నలిస్టుల సమావేశం, హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, జీహెచ్ ఎంసీ పరిధిలో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు స్థలం కేటాయింపులు చేయొద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అత్యంత బాధాకరమని, జర్నలిస్టులను ఉన్నత వర్గాలతో పోల్చడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల్లో ఇళ్ల స్థలాల సమస్య ప్రధానమైందని, గత ప్రభుత్వం కోర్టు కేసు సాకుతో పదేండ్లు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకుండా కాలయాపన చేసిందని ధ్వజమెత్తారు. జీహెచ్ ఎంసీ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ త్వరలో కార్యాచరణ చేపడుతుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, జర్నలిస్టుల ఈ సంఘంలో సభ్యత్వ తీసుకుని సమస్యల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మాత్రమే జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని, కుల మతాలకు అతీతంగా కలం కార్మికులంతా ఒక్కటే అన్న నినాదంతో హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టులంతా సమిష్టిగా సంఘంలో సభ్యులుగా చేరి సమస్యలపై జరగబోయే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. హెచ్ యూజే నాయకుడు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఈ.చంద్రశేఖర్, రాజశేఖర్, హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ నివాళులు



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి )

సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేష్ నిన్న ఆకస్మికంగా గుండె పోటు వచ్చి మరణించడం పార్టీకి,ప్రజా ఉద్యమాలకు తీరనీలోటని వారి స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతూ వారికి కుత్బుల్లాపూర్ సిపిఐ పార్టీ తరపున నేడు జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయం ఎదురుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, యువజన సమాఖ్య కార్యదర్శి వెంకటేష్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమవతి, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ప్రవీణ్, అధ్యక్షుడు భాస్కర్, ఉపాధ్యక్షుడు రాములు, సిపిఐ శాఖ కార్యదర్శి సహాదేవ్ రెడ్డి, నాయకులు రవి, రాము, ఇమామ్, చంద్రయ్య, కనకయ్య, సుంకిరెడ్డి, చారీ లు పాల్గొన్నారు.

## శివదీక్ష వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ లోని మగ్దుమ్ నగర్ శివ సీతా రామాంజనేయ దేవస్థానంలో కార్పొరేటర్ జగన్ మరియు శివ స్వాముల బృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి హెూమము మరియు సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ..ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఆధ్యాత్మిక సేవలో కొనసాగడం అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నాయకులు జైహింద్, రఘు, మరియు స్థానిక నాయకులు, శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సిపిఐ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ బాల మల్లేష్ యాదవ్

అకాల మృతి చెందినందుకు టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ శ్రద్ధాంజలి తెలియజేస్తూ ఆయన చేసిన సేవల్ని బడుగు బలహీన వర్గాలు బస్తీ వాసులు ఎప్పటికీ మర్చిపోరని పేదల గుండెల్లో ఉంటాడని చెప్పి కృష్ణ యాదవ్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరపత్ సింగ్. శ్రీనివాస్ యాదవ్. ఈ శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు

## నేడు ట్రస్మా ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్

**కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :**



తెలంగాణ గుర్తింపు పొందిన ప్రవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు. ఎనర్జీ టు సినర్జీ న్యూ డైరెక్షన్స్ 2025 అనే అంశంపై పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టర్లకు ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు డైస్ ప్లస్ తోపాటు ఇతరత్రా ఆన్లైన్, అపార్, ఎన్ ఈ పి సమస్యలపై సంబంధిత అధికారులతో అనుమానాల నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. సూరారంలోని విఐపి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా డిఈఓ విజయ కుమారి ప్రారంభిస్తారని తెలిపారు. స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ మురళి కృష్ణ, మేడ్చల్ జిల్లా అకాడమిక్ మనిటరింగ్ అధికారి రవీందర్ రాజు, ఏఎచ్ పి ఎస్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, విస్బిల్టీ అఫ్ లెర్నింగ్ మెంటార్ అండ్ ట్రైనర్ రఘురామ్, ప్రముఖ సైకోలాజిస్ట్ సుదీర్ సంద్రలు వివిధ అంశాలపై శిక్షణ అందజేస్తారన్నారు. కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్లు హాజరువుతారనికి తెలిపారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎం సహాయనిధి... ఆరోగ్య పెన్నిధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**చింతల్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి )**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 129 - సూరారం డివిజన్ కు చెందిన పి. సత్యనారాయణ తండ్రి కీ.శే.అప్పా రావు గత కొంత కాలంగా ఆరోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల రూపాయలను మంజూరు చేయించి బాధితులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు ఆరోగ్య భద్రత నిచ్చేది సీఎం సహాయనిధి అని అన్నారు.

## రేపు ఎల్లుండి పత్తి కొనుగోలు బంద్

**- చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్**

**చేవెళ్ల డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):**

రేపు ఎల్లుండి పత్తి కొనుగోలు బంద్ ఉంటుందని చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పత్తి అమ్మకం చేయు రైతు సోదరులకు తెలియ జేయునది ఏమనగా సిసిఐలో స్థలం లేనందున వాతావరణ పరిస్థితుల అనుకూలం లేనందున రెండు రోజులు అనగా 2- 12- 2024 ,3 -12 -2024 పత్తి కొనుగోలు చేయమని తెలిపినారు కావున రెండు రోజులు సోమ మంగళవారం ఈ విషయం రైతు సోదరులు గమనించి శ్రీ శ్రీనివాస కాటన్ మిల్ దామరగిద్ద పత్తిని అమ్మకానికి తీసుకురావద్దని రైతులకు సూచించారు.

# జగద్గిరిగుట్ట సెంట్రింగ్ యూనియన్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా కుమార్ యాదవ్ ఎన్నిక...

**కూకట్ పల్లి, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :**



జగద్గిరిగుట్ట సెంట్రింగ్ యూనియన్ కాంట్రాక్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా కుమార్ యాదవ్, జనరల్ సెక్రటరీగా సాయి సాగర్, కోశాధికారిగా కేశవులు గెలుపొందారు.రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఎన్నికలలో 80 ఓట్లు పోల్ కాగా 53 ఓట్ల మెజార్టీతో కుమార్ యాదవ్ గెలుపొందారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కుమార్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సభ్యులందరూ మా ప్యానల్ కు ఓట్లేసి గెలిపించినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరి సభ్యునికి ధన్యవాదాలు తెలియజేశారు. మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మీకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సభ్యులందరినీ ఐకమత్యంతో సమైక్యంగా ఉంచేందుకు కృషి చేస్తానని, అందరి సహకారంతో యూనియన్ ను ముందుకు తీసుకెళ్తానని, సభ్యులందరికీ సభ్యత్వ కార్డులను అందజేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గెలుపొందిన అధ్యక్ష, కార్యదర్శులకు శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల శివకుమార్, పోషాల రాజు, రఘు గౌడ్, వెంకట్ యాదవ్, సెంట్రింగ్ యూనియన్ సభ్యులు కృష్ణ, శ్రీను, కొండల స్వామి, మోహన్ రావు, బిక్షపతి, చంద్రయ్య, రాజు మార్వాడి, అంజయ్య, సద్దాం, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పరిచర్య సంస్థ దేవుని సంఘము

**-దేవుని సంఘంము యవ్వనస్తులు, తల్లి ప్రేమతో పర్యావరణ పరిశుభ్రతలో ముందుంది.**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1(ప్రజా జ్యోతి )**



ఎస్ఈజ్ డబ్ల్యుఎఓ గ్రీన్ ఎర్త్ ' ప్రాజెక్ట్ సికింద్రాబాద్. తెలంగాణను ఆహ్లాదకరమైన ప్రదేశంగా మారుస్తుంది.దేవుని సంఘం యొక్క యవ్వనస్థుల స్వచ్ఛంద సమూహం ఎస్ఈజ్ డబ్ల్యు ఎఓ డిసెంబర్ 1వ తేదిన సితాఫల్ మండి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్లోని సికింద్రాబాద్లో 'గ్రీన్ ఎర్త్ ' ప్రాజెక్ట్ పేరుతో శుభ్రపరచు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రీస్ ఎర్త్ ప్రాజెక్ట్ అనేది పర్యావరణ పరిరక్షణ చర్య. ఇది వాతావరణ మార్పు మరియు పర్యావరణ కాలుష్యంతో బాధపడుతున్న భూమిని ఆరోగ్యకరమైన నివాసంగా మార్చుటకు పట్టణ ప్రాంతాలు, ఉద్యానవనాలు, నదులు మరియు అడవులను శుద్ధి చేస్తుంది. ఎస్ఈజ్ డబ్ల్యుఎఓ అధికారి మాట్లాడుతూ, "తన కుటుంబాన్ని ప్రేమించే 'తల్లి హృదయం'తో ప్రపంచ కుటుంబానికి స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో యువత కలిసి వచ్చారు, మరియు "ఎస్ఈజ్ డబ్ల్యుఎఓ సంస్థ పేరులోని అర్థాన్ని ఆచరణలో పెట్టే అర్థవంతమైన కార్యాచరణ ఇది. 'మనం ఒకే కుటుంబంగా మారి ప్రపంచాన్ని ఆది నుండి అంతం వరకు రక్షిద్దాం (సేవ్ ది ఎర్త్ ఫ్రొం ఎజ్ . వి అర్ వన్ ఫ్యామిలీ )."ఈ స్థలాన్ని సందర్శించిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి ఈ నగర ప్రాంతాన్ని శుభ్రపరచుటకు వచ్చిన యవ్వనస్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని ప్రోత్సహించారు. నగరపాలక సంస్థలో భాధ్యతలు నిర్వహిస్తున్న జోనల్ కమిషనర్ ఎన్.రవికిరణ్ కూడా కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ ఉదయం, సుమారు 120 మంది ఎస్ఈజ్ డబ్ల్యు. ఎ.ఓ సభ్యులు, వారి కుటుంబాలు, సహోద్యోగులు మరియు పరిచయస్తులు సీతాపాల్మండి రైల్వే స్టేషన్ నుండి బ్రాహ్మణవాడి లేన్ వరకు 2 కి.మీ. విభాగం శుభ్రపరుచుటకు తమ సెలవులను ఉపయోగించుకున్నారు. ఎస్ఈజ్ డబ్ల్యు ఎ ఓ భారతదేశం లోనే కాకుండా దేవుని సంఘం ఉన్న స్థలంలో ప్రపంచ వ్యాప్తంగా 175 దేశాలలో 7,800 ప్రాంతాలలో కూడా పనిచేస్తుంది. 1964లో కొరియాలో ప్రారంభమైన దేవుని సంఘం, ఈ సంవత్సరం 60వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది, ఇప్పటి వరకు, వారు ప్రపంచ వ్యాప్తంగా విపత్తు ఉపశమనం, వాతావరణ మార్పుల ప్రతిస్పందన మరియు రక్తదానం వంటి 29,000 కంటే ఎక్కువ సామాజిక సహకార కార్యకలాపాలలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ**

**శంకర్ పల్లి డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి ):**



శంకర్ పల్లి మండల ఎమ్మార్పీఎస్ కార్యవర్గం సమావేశం మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక అతిధి గృహం లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేసింది అన్ని అన్నారు. త్వరలో నూతన గ్రామ కమిటీల నిర్మాణం చెసి ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి అందూరి ప్రశాంత్ మాదిగ, కోశాధికారి నర్సింలు మాదిగ, ప్రచార కార్యదర్శి ప్రశాంత్ మాదిగ, పరుశురాం, హరిష్, ప్రవీణ్, ప్రభాకర్, సినియర్ నాయకులు లక్ష్మయ్య, శంకర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరం... పార్శి ప్రకాష్ గుప్తా

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి )

ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా అన్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి ఆర్యవైశ్య సంఘం భవనంలో బండారు హాస్పిటల్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బండారు ఆసుపత్రి వైద్య బృందం,సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో కార్డియాలజి సంబంధిత శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆస్పత్రి నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ బండారు సుశ్రుత్ కుమార్ నేతృత్వంలో వైద్య సేవలు అందించారు . ఈ శిబిరంలో సుమారు 75 మందికి బిపి,షుగర్,ఈసీజీ,రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో



సంఘ సేవకులు బండారు చిట్ ఫండ్ అధినేత, ఆస్పత్రి డైరెక్టర్ లు బండారు శ్రీనివాస్ గుప్తా,బండారు రవీనా, సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా,సభ్యులు గోలి రాజయ్య గుప్తా,చంద్రశేఖర్ గుప్తా,సిబ్బంది శివ,భార్గవి, సోని,తదితరులు పాల్గొన్నారు.

# లారీ కారు ఢీకొని దంపతులు మృతి

చేవెళ్ల డిసెంబర్ 01(ప్రజా జ్యోతి):

లారీ కారు ఢీకొని దంపతులు మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శంకర్ పల్లి మండలం పొద్దటూర్ గ్రామానికి చెందిన మేకల లక్ష్మారెడ్డి(55) అతని భార్య భాగ్యలక్ష్మీ(48) ఇద్దరూ కలిసి చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామానికి మృతురాలి చెల్లెలు దగ్గరకు వస్తుండగా మిర్జా గూడ గేట్ సమీపంలో గల ఇండియన్ పెట్రోల్ పంపు దగ్గరలో అడవి పందులు అడ్డం రాగా వాటిని తప్పించబోయి వికారాబాద్ వైపు నుంచి నల్గొండకు పత్తిలోడ్తో వెళ్లుతున్న లారీని ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మేకల భాగ్యలక్ష్మీ స్పాట్ డేడ్ కాగా,ఆమె భర్త మేకల లక్ష్మారెడ్డి కొన ఊపిరితో రోడ్డుపై కొట్టుమిట్టడుతుండగా 108 అంబులెన్స్లో చేవెళ్ల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా చనిపోయాడు. లక్ష్మారెడ్డి బీడీఎల్ నందు ఉద్యోగం చేస్తూ ప్రస్తుతం బీడీఎల్ టౌన్షిప్ నందు నివసిస్తున్నారు. ప్రమాదం జరిగిన స్థలాన్ని చేవెళ్ల ఎస్సై సంతోష్రెడ్డి, ఏఎస్సై బుగ్గయ్య, హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, ట్రాఫిక్ పోలీసులు, పెట్రోలింగ్





పోలీసులు సందర్శించి ప్రమాదంలో గాయాలపాలైన లక్ష్మారెడ్డిని ఆసుపత్రికి తరలించారు. అలాగే ప్రమాదంజరిగిన తీరును పరిశీలించిన చేవెళ్ల ఎస్సై సంతోష్ రెడ్డి, ఏఎస్సై బుగ్గయ్యలు పంచానామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మాధవ వెంకట కృష్ణకు ప్రపంచ రికార్డుల్లో చోటు

-షిర్డీసాయి గాన యజ్ఞం : నాలోనేను పుస్తకాల ఆవిష్కరణ

ముషీరాబాద్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి) :

షిరిడీ సాయి గాన యజ్ఞం, నాలో నేను అనే పుస్తకావిష్కరణ సభ ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షతన ఆదివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవిడ్ క్లిష్ట సమయంలో షిరిడీ సాయి గాన యజ్ఞం పేరిట సాయిబాబా పేరిట 108 పాటలను రచించిన మాధవ వెంకట కృష్ణకు ప్రపంచ రికార్డుల భారత ప్రతినిధి లయన్ కెవి.రమణారావు సమక్షంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్జి ఎం.సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా ఇండియా ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, రైటర్స్, పోయెట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అను 4 ప్రపంచ రికార్డులను అందజేశారు. కోసూరు మాధవ వెంకటకృష్ణ రచించిన రెండు పుస్తకాలు 'షిరిడి సాయి గాన యజ్ఞం' పాటల పుస్తకం 'నాలో నేను' అనే కవితా సంపుటిని ఎం.సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. విశిష్ట అతిథులు విశ్రాంత న్యాయమూర్తి నాయుడు నాగరాజు, జస్టిస్ చింతాల హేమంత్ కుమార్, ఆత్మీయ అతిథులు ప్రసిద్ధ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య, వరల్డ్ రికార్డుల విజేత ఆత్మకూరి రామకృష్ణ, సీనియర్ పాత్రికేయులు అన్నవరం బ్రహ్మయ్య, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్



సంఘ కార్యదర్శి బడే ప్రభాకర్, సెన్సార్ బోర్డు సభ్యులు వడ్డీ ఓం ప్రకాష్ నారాయణ, వివి.ప్రసాద్ రచయితతో ఉన్న తమ ఆత్మీయ స్నేహాన్ని వివరించారు. దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ హనుమంతరావు షిరిడి సాయి గాన యజ్ఞం పుస్తకాన్ని విశ్లేషించారు. రెండవ పుస్తకం 'నాలో నేను'ను సాహితి విమర్శకుడు సవరం వెంకటేశ్వరరావు విశ్లేషించారు. సుప్రసిద్ధ సంగీత దర్శకులు గోపాల్, సినీ నేపథ్య గాయకులు నిహాల్, హరి గుంట లను ఘనంగా సన్మానించారు.

# పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో కోతుల బెడద



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 1( ప్రజా జ్యోతి )

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో కోతుల బెడద తీవ్రంగా ఉందని అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకువెళ్లిన నిర్లక్ష్యం వహిస్తూ సమస్య పరిష్కారానికి దృష్టి సారించడం లేదని బిజెపి నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. కోతులు ఇళ్లల్లోకి ప్రవేశించి చిన్నపిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఇళ్లలోని ఆహార పదార్థాలను సైతం చిందరవందరంగా పడేసి కలుషితం చేస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి తలుపులు తెరిచి స్వేచ్ఛగా ఉండే పరిస్థితులు లేవని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద నుండి కాలనీ వాసులకు రక్షణ కల్పించాలని ఐదవ వార్డు కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిగ్ ఇంపాక్ట్ అవార్డ్స్ హైదరాబాద్-24 ప్రదానోత్సవం

హాజరైన బాలీవుడ్ స్టార్ అమీషా పటేల్, నటుడు సుధీర్ బాబు



ముషీరాబాద్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):

ప్రముఖ రేడియో నెట్వర్క్లలో ఒకటైన బిగ్ ఎఫ్ఎం తొలి ఎడిషన్ బిగ్ ఇంపాక్ట్ అవార్డ్స్ హైదరాబాద్-24 వేడుకను నగరంలో ఘనంగా నిర్వహించినట్లు బిగ్ ఎఫ్ఎం సీఓఓ సునీల్ కుమారన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పీఎంజే జ్యువెల్స్ డైమండ్స్ అండ్ గోల్డ్ , ఏ2ఏ హోమ్ల్యాండ్(గ్లోబల్ హోమ్స్, హైట్స్ ఎల్ఎల్పీ) స్పాన్సర్ చేసిన ఈ కార్యక్రమంలో బాలీవుడ్ నటి అమీషా పటేల్, నటుడు సుధీర్ బాబు పాల్గొని విజేతలకు ప్రతిష్టాత్మకమైన బిగ్ ఇంపాక్ట్ ట్రోఫీలను అందించినట్లు తెలిపారు. ఘనమైన చరిత్ర, సంస్కృతికి పేరుగాంచిన హైదరాబాద్ నగరం కొత్త ఆలోచనలకు, వ్యాపారాలకు కేంద్రంగా మారుతోందన్నారు. ఆహారం, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ, ఆరోగ్యం, విద్య, జీవనశైలి(లైఫ్ స్టయిల్) వంటి రంగాలలో వైవిధ్యం చూపుతున్న వ్యక్తులను బిగ్ ఇంపాక్ట్ అవార్డులతో సత్కరించినట్లు తెలిపారు.

# పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోహెడ డిసెంబర్ 01 ( ప్రజా జ్యోతి)

పద్మశాలి సేవా సంఘం కోహెడ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రామాలయంలో నూతన గ్రామశాఖ కార్యవర్గాన్ని సభ్యులు ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా గోవిందు సురేష్,ప్రధాన కార్యదర్శిగా ఆకుబత్తిని శ్రీనివాస్,లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఉపాధ్యక్షులుగా కొండబత్తిని రాజలింగం, సహాయ కార్యదర్శి గా నరాల అశోక్, కోశాధికారిగా గాదాసు శ్రీనివాస్, సహాయ కోశాధికారిగా కొండ ప్రశాంత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన గోవిందు సురేష్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. పద్మశాలి సంఘం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ పేదలకు వరం

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్**

మోమిన్ పెట్ డిసెంబర్ 1 (ప్రజా జ్యోతి )

అనారోగ్యంతో బాధపడుతున్న మోమిన్ పెట్ సత్యమ్మకు రోజు సీఎంఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు అనా రోగ్యంతో బాధపడుతున్న సత్యము కు ఎంతో ఉపయోగ్ పడుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు ఆదివారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ చెక్కును కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సమయంలో అనారోగ్యానికి గురైన నేమ్స్ ఆసుపత్రిలో చికిత్స చికిత్స పొందుతున్న మోమిన్ పేట్ కు చెందిన సత్యమ్మ చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 1,50,000 విలువగల అందజేశారు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశానుసారం చెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అన్ని సిసి టీవీలు అందుబాటులోకి తీసుకురావాలి.

**-పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి**



కుల్కచర్ల, డిసెంబర్ 1, ప్రజాజ్యోతి.

కుల్కచర్ల మండల కేంద్రంలో ఇదివరకు ఏర్పాటు చేసిన సీసీటీవీలు ఉపయోగంలోకి తీసుకురావాలని పరిశీఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించి సిబ్బంది బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదు దారుల పట్ల పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ పాటించాలని ఎస్సై మరియు కొత్తగా వచ్చిన ముగ్గురు ట్రైనింగ్ ఎస్ఐలకు సిబ్బందికి పలు సూచనలు అందించారు. గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఉపయోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఇన్స్టాలేషన్ చేయించాలని విలేజ్ పోలీస్ ఆఫీసర్ గురించి పోలీసులకు వివరించారు. గేమింగ్, గంజాయి,అక్రమ ఇసుక, పిడిఎఫ్ఐ రవాణాలను అరికట్టాలని ఆయన ఆదేశించారు. వివిధ కేసులకు సంబంధించి కుల్కచర్ల పోలీస్ వారి పనితీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ అన్వేష్ రెడ్డి, శంకరయ్య, ట్రైనింగ్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్... కుల్కచర్ల పిఎస్ లో రికార్డులు పరిశీలిస్తున్న సిఐ శ్రీనివాస్ రెడ్డి.

## తల్లి తండ్రి కోల్పోయిన పిల్లలకు చేయూత అందించిన అమ్మ నాన్న ఫౌండేషన్

కొడంగల్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :

ఆదివారం కోడంగల్ మున్సిపల్ పరిధిలోని గుండ్లకుంట లో తల్లి తండ్రిని కోల్పోయిన చిన్నారులు నవీన్ , సురేష్ లను అమ్మానాన్న ఫౌండేషన్ చేరదీసి కట్టుకోవడానికి బట్టలతో పాటు వంట సామాగ్రి అందజేశారు. అనంతరం అమ్మానాన్న ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నవీన్ సురేష్ లకు అండగా అమ్మానాన్న ఫౌండేషన్ ఉంటుందని తెలుపుతూ ఎవరూ లేని నిస్సహాయ స్థితిలో ఉన్నవారు చిన్న పిల్లలు పెద్దవారు అనే భేదం భావం లేకుండా నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి అండగా అమ్మానాన్న ఫౌండేషన్ నిలబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సంక్షోభానికి పునరుత్పాదక వనరుల్ని కాపాడుకోవాలి

**- ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**- ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు**

**-విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు**

యాచారం, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):

పర్యావరణ సంక్షోభాలను అధిగమించేందుకు పునరుత్పాదక ఇందన వనరులు దోహదపడతాయని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరులు అన్న అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీనలను గున్గల్ మోడల్ స్కూల్లో నిర్వహించారు. పోటీలలో అన్ని పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో పునరుత్పాదక ఇంధన వనరుల ఆవశ్యకతను వివరించారు. పునరుత్పాదక వనరుల్లో సౌరశక్తి, పవనశక్తి, జలశక్తి



ప్రధాన వనరులని వాతావరణ సమతౌల్యానికి పునరుత్పాదక వనరులను కాపాడుకుంటూనే వాటిని పెంపొందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పునరుత్పాదక ఇంధన వనరులపై విద్యార్థులు మరింత అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ ఓ పాండు రంగారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చలో పటాన్ చెరువు బస్సు యాత్రకు బయలుదేరిన రైతులు

**-ఎట్టి పరిస్థితుల్లోనూ ఫార్మాసిటీని రానిచ్చేది లేదు**

**-ఫార్మాసిటీ భూ బాధిత రైతులు, కూలీలు, విద్యార్థులు**

**-వ్యవసాయం చేసుకుంటూ ఊర్లను కాపాడుకుంటాం**

**-అక్కడి కంపెనీలతో ఉత్పన్నమయ్యే పరిస్థితుల పరిశీలన**

**-ప్రజారోగ్యానికి, వ్యవసాయానికి అవరోధంగా కంపెనీలు**

**-ఫార్మాసిటీటీతో ముప్పు వాటిల్లే పరిస్థితులు మాకొద్దు**



యాచారం, డిసెంబర్ 01 (ప్రజాజ్యోతి):

ప్రజారోగ్యానికి వ్యవసాయ పరిరక్షణకు కంపెనీలు, పరిశ్రమలవల్ల అక్కడి ప్రాంతంలో ఏ విధంగా ముప్పు వాటిల్లుతుందో అదే తరహాలో ఈ ప్రాంతంలో కూడా ఫార్మాసిటీ ఏర్పాటుతో ముప్పు వాటిల్లే పరిస్థితులున్నాయని ప్రముఖ పర్యావరణవేత్త కవుల సరస్వతి, రైతులు పేర్కొన్నారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కురుమిద్ద ఫార్మాసిటీ భూ బాదిత రైతులు, విద్యార్థులు, కూలీలు ఆదివారం పటాన్చెరువు బస్సు యాత్రకు బయలుదేరి వెళ్లారు. సంగారెడ్డిలోని కాజిపల్లి, గడ్డి పోతారం, కిష్టాయపల్లి పాషామైలారం గ్రామాల్లో అక్కడి ప్రజల జీవన విధానానికి, వ్యవసాయ పరిరక్షణకు కంపెనీలు, పరిశ్రమల వల్ల ఉత్పన్నమవుతున్న కాలుష్య కారకాలు ఏ విధంగా అవరోధంగా మారాయో అక్కడి పరిస్థితుల్ని పరిశీలించారు. అనంతరం సరస్వతి పలువురు రైతులు మాట్లాడారు. కంపెనీలు వెదజల్లే వ్యర్థాల దుర్వాసన భరించలేక రైతులంతా ముక్కలకు గుడ్డలు కట్టుకోక తప్పలేదన్నారు. కాలుష్య వ్యర్థాలతో మిశ్రమమైన కలుషిత నీటిని పశువులు తాగడం వల్ల మృత్యువాత పడుతున్నాయని అన్నారు. వ్యవసాయ పంట పొలాలు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయన్నారు. ప్రజా ఆరోగ్యానికి, వ్యవసాయ పరిరక్షణకు అక్కడి కంపెనీలు, పరిశ్రమలు ఆటంకంగా నిలిచాయని అక్కడి ప్రాంత ప్రజలు తమతో స్పష్టం చేశారని ఈ ప్రాంతంలో ఎట్టి పరిస్థితుల్లోనూ పరిశ్రమల్ని రానివ్వొద్దని అక్కడి ప్రజలు అన్నారని పేర్కొన్నారు. మంచినీటి బోర్లలో మంచినీరు తాగే పరిస్థితి లేకపోగా పశువులకు కృత్రిమ నీటిని అందిస్తున్నారని పేర్కొన్నారు. కంపెనీలో వ్యర్థాలతో వెలువడే కాలుష్యాన్ని ఏ ప్రజలైన భరించలేరని అన్నారు. అక్కడి దుష్పరిణామాలను పరిశీలించాక ఈ ప్రాంతంలోని రైతుల, ప్రజల ప్రయోజనాల నేపథ్యంలో ఈ ప్రాంతంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఫార్మాసిటీని రానిచ్చేది లేదన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు ప్రక్రియను మొదటి నుంచి రైతులు, ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. రైతులంతా వ్యవసాయం చేసుకుంటామని తద్వారా ఊర్లను కాపాడు కుంటామని శపథం చేశారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు కానమోని గణేష్, సామ నిరంజన్, రైతులు, కూలీలు, విద్యార్థులు పెద్ద ఎత్తున బస్సు యాత్రకు బయలుదేరిన వారిలో ఉన్నారు.

# గొప్ప ఉద్యమ వీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య

**ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**-ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కిష్టయ్య వర్ధంతి**

ఘట్కేసర్, డిసెంబర్ 01 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప ఉద్యమ వీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య అని ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య సేవలు చిరకాలం గుర్తించబడతాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి ఘట్కేసర్ మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు అబ్బసాని యాదగిరి యాదవ్, మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాల యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ కందుల కుమార్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,డిసిసి కార్యదర్శి వి.ఆంజనేయులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బర్ల కిష్టయ్య ముదిరాజ్, మాజీ అధ్యక్షులు బర్ల లక్ష్మయ్య ముదిరాజ్, కార్యదర్శి



రెడ్డబోయిన శ్రీశైలం ముదిరాజ్, ఏదులాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాలరత్నం ముదిరాజ్, మాజీ అధ్యక్షులు వెంకట్ నారాయణ ముదిరాజ్, నాయకులు ఎం.రాజేష్, అరుణ్ కుమార్, ఇ.శ్రీనివాస్, సంఘం ఉపాధ్యక్షులు కొట్మల్ రవి ముదిరాజ్, కోశాధికారి బర్ల ఆంజనేయులు ముదిరాజ్, జాయింట్ సెక్రటరీలు మన్నె ఐలయ్య ముదిరాజ్, కోట్ల రాజు ముదిరాజ్, సంఘం నాయకులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్, పిల్లి మహేష్ ముదిరాజ్, సారా నర్సింగ్ రావ్ ముదిరాజ్, షాగంటి గండయ్య ముదిరాజ్, గుండ్ల భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**–గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేసిన ఉపాధ్యాయులు**

**బషీరాబాద్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా ఆదివారం రోజు బషీరాబాద్ జడ్పీహెచ్ఎస్ బాలురు పాఠశాలలో విద్యార్థులకు పునరు త్పాదక ఇంధన వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది బషీరాబాద్ మండలంలో వివిధ పాఠశాల నుండి 63 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొన్న తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం, వారిలో నుంచి ముగ్గురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేసి చేయడం జరిగింది. ఇంగ్లీష్ మీడియం నుంచి మొదటి బహుమతి యు నవనిత పదవ తరగతి కేజీబీవీ బషీరాబాద్, రెండవ బహుమతి లిఖిత్ కుమార్ పదవ తరగతి జడ్పీహెచ్ఎస్ నవల్గా, మూడవ బహుమతి పూజ 9వ తరగతి కేజీబీవీ బషీరాబాద్, తెలుగు మీడియం మొదటి బహుమతి నరేష్ పదవ తరగతి జెడ్పిహెచ్ఎస్ దామర్ చెడ్, రెండవ బహుమతి ఎం చరణ్ 10వ తరగతి బషీరాబాద్, మూడో బహుమతి టి కౌశిక పదవ తరగతి కేజీబీవీ బషీరాబాద్. వీరికిప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి బహుమతులు అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ బాయ్స్ హై స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎండి షరీఫ్, ఎంఎన్ఓ విజయ్ కుమార్, నవల్గా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జగదీష్, వెంకట్రామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగరాజ్, రవికుమార్ మండల్ స్కూల్ టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య

**కొడంగల్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య అని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కూర వెంకటయ్య ముదిరాజ్, ముదిరాజ్ యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతి అశోక్, ముదిరాజ్ సంఘం కొడంగల్ మండల అధ్యక్షులు అడ్వకేట్ వెంకటయ్య ముదిరాజ్ లు అన్నారు. పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతిని పురస్కరించుకొని, కొడంగల్ పట్టణ కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పోలీస్ కిష్టయ్య చిత్ర పటానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన తుపాకితో కాల్చుకొని మొట్టమొదటిగా అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య అని, ఆయన మరణం స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని గుర్తు చేశారు.పోలీస్ కిష్టయ్య జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా, నిర్వహించాలని, అంతేకాకుండా ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బి. బాల్రాజ్ ముదిరాజ్ మాటూర్ హనుమంతు ముదిరాజ్, అంబయ్య ముదిరాజ్, కిష్టయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# లగచర్లలో ఫార్మసిటీ రద్దు చేసి ఇండస్ట్రియల్ కారిడార్ ప్రకటనతో వామపక్షాల విజయం

**–సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్**

**కొడంగల్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్:**

లగచర్ల ఫార్మాసిటీ రద్దులో వామపక్షాల పాత్ర కీలకమని ప్రభుత్వం ఫార్మాసిటీ రద్దుచేసి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని చెప్పడంలో రైతులు సాధించిన విజయంలో వామపక్షల కృషి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, బుస చంద్రయ్య, సతీష్ లు అన్నారు. దుద్యాల మండలం లగచర్ల, హక్కింపేట్, పోలేపల్లి , రోటీ బండ తండ, పులిచర్లకుంట తండా గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రలు విడుదల చేసి ఇంటింటికి కరపతాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మా సిటీ రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు, లాగచర్లలో జరిగిన ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబాలను ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకోవడానికి పది వామపక్ష పార్టీలు ప్రతినిధి బృందం గ్రామాలు పర్యటించి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించగా లాగ చర్ల ప్రాంతంలోని భూములు సారవంతమైనవి తొండలు గుడ్లు పెట్టె భూములు కావు, రైతులు రెండు పంటలు పండిస్తున్నారు ఆ పొలాలలో చెరువులు కుంటలు బోర్లు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారన్నారు. ఈ భూముల్లో ఫార్మా గాని ఇండస్ట్రీ ల కోసం భూ సేకరణ చేయొద్దని చర్చించడం జరిగిందని తెలిపారు. ఫార్మా కంపెనీ రద్దు చేస్తూ కొడంగల్ ప్రాంతంలో భూస్వాముల భూములు వేల ఎకరాలు ఉన్నాయని అందులో ఫార్మా ఇండస్ట్రియల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి వివరించడం జరిగిందన్నారు, ఆయా గ్రామాలలో ప్రజలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని సిపిఎం పార్టీగా ప్రభుత్వానికి కోరుతాన్నామన్నారు, తక్షణమే లాగచర్ల ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించి ప్రజలకు స్వేచ్ఛగా జీవించే హక్కులను కల్పించాలన్నారు. భూ సేకరణ విషయంలో 2013 చట్టాన్ని అమలు చేయాలని కోరుతు న్నట్లు తెలిపారు. నాలుగు గ్రామాల్లో రైతుల నిర్బంధ ఖండ నిలిపివేసి పోలీస్ క్యాంపులు ఎత్తి వేయాలన్నారు.



మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజనుల వద్ద తీసుకున్న సెల్ ఫోన్లు వెంటనే ఇవ్వాలని తెలిపారు. నాలుగు గ్రామాలలో వరి కోత మిషన్లు అనుమతి ఏర్పాటు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు ఏడో గ్యారెంటీ స్వేచ్ఛ ప్రజాస్వామ్య పునరుద్ధరణ చర్యలు లగచర్లలో చేపట్టాలని ప్రజలకు ధైర్యం ఇచ్చే విధంగా స్వేచ్ఛ వాతావరణ కల్పించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు, రైతులను ఇబ్బంది పెట్టమని రైతుల భూముల్లో ఫార్మా రద్దు చేస్తానని ప్రకటించడం సంతోషదాయకమని రాబోయే కాలంలో రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకునేందుకు ప్రయత్నం చేయాలని ప్రభుత్వం పట్టా భూములలో బోర్లు బావులు అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వికారాబాద్ జిల్లా కమిటీ తరఫున ప్రభుత్వాని కోరుతున్నామన్నారు, ఫార్మాసిటీ రద్దుతో ప్రజలు ఆనందంగా గ్రామాల్లో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వము అందుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కొడంగల్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :**

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పునరుత్పాదకత ఇంధన వనరులు అనే వ్యాసం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో పాల్గొని పునరుత్పాదకత ఇంధన వనరులు అనే అంశాన్ని వివరించి న విద్యార్థులను ఎంపిక చేసి మండల విద్యాధికారి రామ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్యామలమ్మ, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదిరి మురళీధర్. హాస్టల్ వార్డెన్ హనుమంత్ రెడ్డి. ఉపాధ్యాయులు రవికుమార్ తో పాటు తదితర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలమల్లేశ్ మరణం అత్యంత బాధాకరం

**– సిపిఐ పార్టీకి తీరని లోటు**

**–తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్**

**కొడంగల్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి న్యూస్ :**

సిపిఐ నేత రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేశ్ యాదవ్ మరణం అత్యంత బాధాకరమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు. హైదరాబాద్ లో సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్ లో కార్యకర్తల సందర్శనార్థం కోసం ఏర్పాటుచేసిన భౌతిక కాయానికి సిపిఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి తో కలిసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ బాలమల్లేశ్ మరణం అత్యంత బాదకరమని విద్యార్థి దశ నుంచే బాల మల్లేశ్ అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. బాలమల్లేశ్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.

# జీవన్గిలో ఘనంగా కార్తీక మాసం

**బషీరాబాద్ డిసెంబర్ 01 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో కాగ్న నది ఒడ్డున వెలిసిన శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి దేవాలయంలో నెల రోజులు కార్తీక మాసం సందర్భంగా ఉదయం ఐదు గంటల నుండి భక్తులు నదిలో స్నానం చేసి శివ లింగానికి ప్రత్యేక పూజ చేసుకోవడం జరిగింది. చివరి రోజైన ఆదివారం రోజు శివలింగానికి స్వామివారు పూలు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. చుట్టూ దీపాలతో కళకళలాడడం జరిగింది. శివాలయం కృపనంద స్వామి గుడి దగ్గర దీపాలతో కార్తీక మాసం చివరి రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది అలాగే వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 01**

అప్పుల బాధతో జీవితం పై విరక్తితో రైతు మృతి చెందిన సంఘటన శివ్వంపేట మండల పరిధిలో జరిగింది, ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం,,,శివ్వంపేట మండలం తాళ్లపల్లి తండాకు చెందిన ధనావత్ మోతిలాల్ (35) అప్పులు చేసి మద్యానికి బానిస అయ్యి అప్పులు తీర్చలేక జీవితం మీద విరక్తి చెంది ఆదివారం ఉదయం 6 గంటలకు పొలం వద్దకు వెళ్లి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడని కుటుంబీకులు వెంటనే అతన్ని కారులో నర్సాపురం హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ఉదయం 10 గంటలకు మరణించినాడు,అతని భార్య అనిత ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ఎస్సై తెలిపారు,